తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం





సోమవారం డిసెంబర్ 22 2025 | సంపుటి :03 | సంచిక :171 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

# కాంగ్రెస్.. జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది:

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కాంగ్రెస్ అడుగడుగునా అడ్డుకుంటోందని ప్రధాని ఆరోపించారు.
- అస్సాంకు రక్షణ కవచం: అస్సాం ప్రజల గుర్తింపు, ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు భాజపా ప్రభుత్వం రక్షణ కవచంలా నిలుస్తుందని హామీ ఇచ్చారు.
- రైల్వే ఛార్జీల పెంపు: ఇదే వార్తలో రైల్వే ఛార్జీల పెంపు ఈనెల 26 నుంచి అమల్లోకి రానున్నట్లు పేర్కొన్నారు.



దిబ్రుగఢ్: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆ పార్టీ జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని, బంగ్లాదేశ్ నుంచి అక్రమంగా వస్తున్న వలసదారులు అస్సాంలో స్థిరపడేందుకు సహకరిస్తోందని విమర్శించారు. అస్సాంలోని దిబ్రుగఢ్ జిల్లాలో రూ.10,601 కోట్లతో నిర్మించిన ఎరువుల తయారీ కర్మాగారాన్ని మోదీ ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం అధికారాన్ని చేజిక్కించుకోవాలనే ఉద్దేశంతోనే ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను కాంగ్రెస్ అడ్డుకుంటోందని ఆరోపించారు. బంగ్లాదేశ్ వలసదారులకు అస్సాంలో ఆశ్రయం కల్పించడం ద్వారా కాంగ్రెస్ తన ఓటు బ్యాంకును పెంచుకోవాలనే ఉద్దేశంతో ఉందని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రజల గుర్తింపు, ఉనికి, ఆత్మగౌరవం గురించి కాంగ్రెస్ పార్టీకి ఏమాత్రం పట్టింపు లేదని మండిపడ్డారు. "ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డుకునేందుకు కాంగ్రెస్ అడుగడుగునా ప్రయత్నిస్తోంది. నేనేం మంచి చేయాలనుకున్నా.. దానికి మోకాలడ్డుతోంది. ప్రజల గౌరవం, ఉనికిని కాపాడేందుకు భాజపా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోంది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు రాజకీయాల నుంచి అస్సాంను కచ్చితంగా రక్షించాల్సిన అవసరం ఉంది. అందుకు భాజపా ఓ రక్షణ కవచంలా నిలుస్తుంది" అని మోదీ తెలిపారు.

## రైల్వే ఛార్జీల పెంపు.. ఈనెల 26 నుంచి అమల్లోకి..!



టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వేశాఖ ప్రకటన చేసింది. ఇవి డిసెంబరు 26 నుంచి అమల్లోకి రానున్నాయి. పెరుగుతున్న ఖర్చులను బ్యాలెన్స్ చేస్తూనే.. ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.

పేజి 2లో

## 'వీబీ-జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం



దిల్లీ: 'వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)' (వీబీ-జీ రామ్ జీ) బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైనవారికి ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే ఉద్దేశంతో కేంద్రం ఈ బిల్లును తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. గతంలో 100 రోజుల పని హామీ కల్పించిన మహాత్మాగాంధీ నేషనల్ రూరల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ చట్టం (ఎంజీఎన్ఆర్ఈజీఏ) స్థానంలో దీనిని తీసుకొచ్చారు.

పేజి 2లో

## మంగళగిరిలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన నారా బ్రాహ్మణి



2లో

- మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 ప్రారంభం: తాడేపల్లిలోని నారా లోకేశ్ క్రీడా ప్రాంగణంలో (భోగి ఎస్టేట్స్) ఆదివారం ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది.
- ప్రారంభించిన నారా బ్రాహ్మణి: మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ పోటీలను ప్రారంభించారు.

## దిల్లీలో పొగమంచు ఎఫెక్ట్.. 110 విమానాలు రద్దు.. 370 సర్వీసులు ఆలస్యం



ఉత్తరాది రాష్ట్రాల్లో పొగ మంచు తీవ్రత కొనసాగుతోంది. తీవ్ర మంచుతో జనజీవనానికి ఆటంకం ఏర్పడుతోంది. దట్టమైన పొగమంచు కారణంగా దేశ రాజధానిలో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. దీంతో ఆదివారం 110 విమాన సర్వీసులు రద్దవ్వగా, వందలాది సర్వీసులు ఆలస్యంగా నడిచినట్లు దిల్లీ విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి.

ఫ్లైట్‌రాడార్24 గణాంకాల ప్రకారం.. దిల్లీకి రాకపోకలు సాగించే 370 విమాన సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ నుంచి బయలుదేరే విమానాలు సగటున 26 నిమిషాలు ఆలస్యమవుతున్నట్లు అంచనా. అంతరాయం కలుగుతున్నప్పటికీ విమాన కార్యకలాపాలు సజావుగానే సాగుతున్నాయని దిల్లీ ఎయిర్‌పోర్టు పేర్కొంది. విమాన సర్వీసులకు సంబంధించి ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తోంది.

పేజి 2లో

## ఎస్ఎల్‌బీసీ, దిండి ప్రాజెక్టులు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు?: ఉత్తమ్




## రాష్ట్రపతి నిలయంలో ఎట్‌హోం.. హాజరైన గవర్నర్, సీఎం రేవంత్



హైదరాబాద్: శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తేనీటి విందు ఇచ్చారు. ఆదివారం సాయంత్రం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో జరిగిన ఎట్ హోమ్ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనసభ స్పీకర్ ప్రసాదరావు, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు ఎట్ హోమ్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నన్ను దూషించడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది: కేసీఆర్




పార్టీ శ్రేణులకు ధన్యవాదాలు: పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతూ, తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యవర్గ భేటీలో ఆయన ప్రసంగించారు.

- ప్రభుత్వ వైఖరిపై విమర్శ: తనను దూషించడం, చనిపోవాలని శాపనార్థాలు పెట్టడమే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానంగా మారిందని కేసీఆర్ తీవ్రంగా విమర్శించారు.
- పంచాయతీ ఎన్నికల ఫలితాలు: ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ మెరుగైన ఫలితాలు సాధించిందని, ప్రజల్లో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.

2లో

## జగన్‌కు చంద్రబాబు, పవన్, షర్మిల బర్త్‌డే విషెస్





వైకాపా అధ్యక్షుడు జగన్ కు ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ , రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

పేజి 2లో

తెలుగు-వెలుగు

సోమవారం డిసెంబర్ 22 2025

# సంపాదకీయం

## పార్టీ మారిన హై కమాండ్

హై కమాండ్! రాజకీయ వ్యవహారాలలో తరచూ విన్పించే వాక్సరణి అది. హై కమాండ్ అనే ఆలోచన బహుళ పార్టీ ప్రజాస్వామ్యానికి భావనాత్మకంగా అసంగతమైనది. పార్లమెంటరీ వ్యవస్థకు ప్రాతిపదికలు అయిన ప్రజా ప్రాతినిధ్యం, జవాబుదారీతనం, పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యం మొదలైన సూత్రాలకు హై కమాండ్ ప్రాథమికంగా విరుద్ధమైనది. ఎన్నికైన నిరంకుశ పాలకుడి ప్రభావ ప్రాబల్యాలకు అదొక నిండు తార్కాణం. సంప్రదాయకంగా ఈ పదం కాంగ్రెస్ పార్టీ, నెహ్రూ%-% గాంధీ కుటుంబంతో ముడివడి ఉంది. ముఖ్యంగా ఇందిరాగాంధీ ప్రప్రథమంగా రాజకీయ వర్గాలలోను, సామాన్య ప్రజానీకంలోను కాంగ్రెస్ హై కమాండ్‌గా పేరుపొందారు. పార్టీ వ్యవహారాలలో తిరుగులేని రీతిలో నిర్ణయాత్మక అధికారాలను చెలాయించడం ఇందిరతోనే ప్రారంభమవడం వల్లే కాంగ్రెస్ హై కమాండ్‌కు ఆమె పర్యాయపదంగా వెలుగొందారు. ఈ రాజకీయ చరిత్ర ఇప్పుడొక ఆశ్చర్యకరమైన మలుపు తిరిగింది. సమకాలీన హై కమాండ్ కాంగ్రెస్ నుంచి బీజేపీకిబీ 10, జన్‌పథ్ నుంచి 7 లోక్ కల్యాణ్ మార్గ్, 6 ఎ కృష్ణ మీనన్ మార్గ్‌కు మారింది. ఇవి, పదకొండేళ్ల క్రితం వరకు గుజరాత్‌లోను, ఇప్పుడు యావద్భారతంలోను రాజకీయ జోడీ నంబర్ వన్‌గా ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధికార నివాసాలని మరి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ తాజా పరిణామాన్ని పరిగణనలోకి తీసుకోండి. మొన్నగాక అటు మొన్న భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా 45 ఏళ్ల నితిన్ నబిన్ ఎంపికయ్యారు. అంతకు ముందు ఆయనెవరో మీకు తెలుసా? బిహార్‌లో నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగాను, ప్రస్తుతం ఆ రాష్ట్ర మంత్రిగాను ఉన్న ఈ యువనేత గురించి శ్రద్ధ చూపినవారు ఆ రాష్ట్రం వెలుపల ఎవరూ లేరు. అయితే ఇప్పుడాయన మన జాతీయ పాలకపక్షంలో ఉదయిస్తున్న తారగా, ప్రభవిస్తున్న నాయకుడుగా దేశ ప్రజల దృష్టిలో ఉన్నారు. జగత్ ప్రకాష్ నడ్డా అనంతరం బీజేపీ జాతీయ అధ్యక్షుడుగా ఎవరు ఎన్నిక లేదా ఎంపిక అవుతారు (కౌన్ బనేగా బీజేపీ అధ్యక్ష) అనే విషయమై అంతూ పొంతూ లేకుండా ఊహాగానాలు జరుగుతున్నాయి. రాజకీయ వ్యాఖ్యానాలు వెలువడుతున్నాయి. ఇంతలో, అకస్మాత్తుగా జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు (వర్కింగ్ ప్రెసిడెంట్)గా నితిన్ నబిన్ పేరు ప్రకటించారు(నాన్%-% వర్కింగ్ ప్రెసిడెంట్ తరహా పదవి ఏదైనా ఉన్నదా ఏమిటి?). కాబోయే కొత్త అధ్యక్షుడు ఎవరో తెలియగానే ఆయనకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయానికి వెల్లువెత్తారు. ఇలావచ్చిన వారిలో కొంతమంది నితిన్ నబిన్ ఎవరో తాము గుర్తు పట్టలేకపోయామని చెప్పారు.

బీజేపీ అధ్యక్షుడుగా నితిన్ నబిన్ 'ఎన్నిక' పార్టీలో ఎటువంటి అసమ్మతికీ దారి తీయలేదు. ఎవరూ తమ సొంత అభిప్రాయాన్ని బహిరంగంగా వ్యక్తం చేయలేదు, భిన్నాభిప్రాయానికి తావు లేదు. నితిన్ నబినే అధ్యక్షుడు. ఒప్పుకుని తీరవల్సిందే. 'మాది కచ్చితంగా క్రమశిక్షణతో వ్యవహరించే పార్టీ' అని ఒక నాయకుడు సగర్వంగా చెప్పాడు. క్రమశిక్షణను పాటించే పార్టీ కావచ్చు కానీ, ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించే పార్టీయేనా? సంపూర్ణంగా మాత్రం కానేకాదు, సందేహం లేదు. బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షుడుగా నితిన్ నబిన్ 'ఎంపిక' ఆ పార్టీలో విస్తృత సంప్రతింపులు, కఠినమైన చర్చల ద్వారా జరగలేదు. ఎదురులేని పార్టీ 'హై కమాండ్' అయిన నరేంద్ర మోదీ%-% అమిత్ షా ద్వయమే ఆయన్ని ఎంపిక చేసింది. అది వారిరువురి సొంత నిర్ణయం. అందులో మరెవ్వరి ప్రమేయం లేదు. జోడీ నెంబర్ వన్ నిర్ణయాన్ని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఎటువంటి ఆక్షేపణ లేకుండా అంగీకరించింది. సంఘ్ పరివార్‌తో పూర్తిగా ముడివడి ఉన్న కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన నేత కదా నితిన్ నబిన్.

బీజేపీ హై కమాండ్ ఏకపక్ష నిర్ణయం కాంగ్రెస్ పార్టీ నాయకత్వ ఊగిసలాట వైఖరికి ఎంత విరుద్ధంగా ఉన్నదో చూడండి. కర్ణాటకలో సిద్ధరామయ్యను ముఖ్యమంత్రిగా కొనసాగించడమా లేక ఆయన స్థానంలో డి.కె. శివకుమార్‌ను నియమించడమా అనే విషయమై కాంగ్రెస్ నాయకత్వం ఒక పట్టాన నిర్ణయం తీసుకోలేకపోతోంది. 2022లో రాజస్థాన్‌లో సైతం ఏమి జరిగిందో గుర్తు చేసుకోండి. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న అశోక్ గెహ్లాత్‌ను కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవిని చేపట్టాలని కోరారు. అయితే ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగేందుకు ఆయన ససేమిరా అన్నారు. పార్టీ నాయకత్వం ఆయన నిర్ణయాన్ని మార్చలేకపోయింది. విధిలేక, ఆయన్ను ముఖ్యమంత్రిగా కొనసాగేందుకు అంగీకరించింది. రాజకీయ వర్గాలలోను, రాజకీయేతర వర్గాలలోను పేరు ప్రఖ్యాతులు ఉన్న పార్టీ ఎంపీ శశి థరూర్ అనేక కీలక అంశాలపై పార్టీ అధిష్ఠానంతో విభేదిస్తున్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ 'హై కమాండ్' ఆయనతో బహిరంగంగా ఘర్షణపడేందుకు సిద్ధంగా లేదు. పార్టీ క్రమశిక్షణను పాటించడమా అది? కాదు. ప్రజాస్వామ్య వైఖరితో వ్యవహరించడమా? ఒక విధంగా అదే అని చెప్పవచ్చు. ఏది ఏమైనా ఒక విషయాన్ని మాత్రం కచ్చితంగా చెప్పవచ్చు: నేడు బీజేపీలో ఎటువంటి అసంతృప్తినైనా వ్యక్తం చేయడానికంటే, కాంగ్రెస్‌లో గాంధీల సర్వాధిపత్యాన్ని ప్రశ్నించేందుకే ఎక్కువ ఆస్కారమున్నది. మరింత స్పష్టంగా చెప్పాలంటే బీజేపీ శ్రేణులు తమ 'హైకమాండ్'కు భయపడుతుండగా, కాంగ్రెస్ వర్గాలు గతంలో వలే తమ 'హై కమాండ్' మాటను శిరసావహించడం లేదు. దీన్నిబట్టి కాంగ్రెస్ రాత్రికి రాత్రే ఒక 'ప్రజాస్వామిక' పార్టీగా మారిపోయిందనీ లేదా బీజేపీ అనూహ్యంగా, గతించిన కాలంలోని కాంగ్రెస్ వ్యవహార శైలిని అలవర్చుకున్నదని భావించనవసరం లేదు. నిజమేమిటంటే అంతర్గత ప్రజాస్వామ్యానికి ప్రాధాన్యమివ్వని శక్తిమంతమైన నాయకుడి కేంద్రిత పార్టీ సంస్కృతి ఫలితమే 'హై కమాండ్'. భయభీతులు, ముఖస్తుతులను అపేక్షించే భూస్వామ్య సంస్కృతి ప్రబలంగా ఉన్న మన రాజకీయ పార్టీలలో శక్తిమంతుడైన నాయకుడి మాటే తుది మాటగా చలామణి అవుతోంది.

## జగన్‌కు చంద్రబాబు, పవన్, షర్మిల బర్త్‌డే విషెస్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: వైకాపా అధ్యక్షుడు జగన్ కు ఏపీ సీఎం చంద్రబాబు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ , రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. "జగన్‌కు దీర్ఘాయుష్షు, ఆరోగ్యకర జీవితాన్ని భగవంతుడు ప్రసాదించాలి" అని చంద్రబాబు పేర్కొన్నారు. "జగన్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. ఆయనకు సంపూర్ణ ఆరోగ్యం, సుఖసంతోషాలు అందించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని పవన్ పోస్ట్ చేశారు. జగన్‌కు దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు షర్మిల పేర్కొన్నారు. జగన్‌కు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జగన్ నిండు నూరేళ్లు ఆరోగ్యంతో, ప్రజాసేవలో కొనసాగాలన్నారు.

## నన్ను దూషించడమే ఈ ప్రభుత్వం పనిగా పెట్టుకుంది: కేసీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ మెరుగైన ఫలితాలు సాధించినట్లు భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపించిందన్నారు. తనను దూషించడం, చనిపోవాలని శాపాలు పెట్టడమే రాష్ట్ర ప్రభుత్వ విధానమని విమర్శించారు. బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గ భేటీ తెలంగాణ భవన్‌లో ప్రారంభమైంది. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యవర్గసభ్యులతో కేసీఆర్ భేటీ అయ్యారు. "పార్టీ గుర్తులతో జరిగే ఎన్నికలైతే బీఆర్ఎస్ సత్తా తెలిసేది. పార్టీ గెలుపు కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు. గర్వంతో ఎగిరే కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ప్రజలు బుద్ధి చెప్పారు. మేము అధికారంలో ఉన్నప్పుడు అహంకార వైఖరి ప్రదర్శించలేదు. కాంగ్రెస్ ఒక్క కొత్త పాలసీ కూడా తేలేదు. తీసుకొచ్చిన పాలసీ.. రియల్ ఎస్టేట్ కోసమే. రాష్ట్రంలో ప్రజల ఆస్తుల విలువ పూర్తిగా తగ్గింది. ఒకప్పుడు యూరియా ఇంటికి, చేను వద్దకు వచ్చేది. ఇప్పుడు యూరియా కోసం కుటుంబమంతా లైన్‌లో నిలబడే పరిస్థితి వచ్చింది" అని కేసీఆర్ విమర్శించారు.

## మంగళగిరిలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన నారా బ్రాహ్మణి

తాడేపల్లి: నారా లోకేశ్ క్రీడా ప్రాంగణం(భోగి ఎస్టేట్స్)లో ఆదివారం మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. ఈ పోటీలను మంత్రి నారా లోకేశ్ సతీమణి నారా బ్రాహ్మణి ప్రారంభించారు. తొలుత క్రీడా ప్రాంగణానికి చేరుకున్న ఆమెకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బ్రాహ్మణి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నారా లోకేశ్ పుట్టిన రోజును పురస్కరించుకొని ప్రతి ఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన విజేతలకు రూ. 10 లక్షల విలువైన బహుమతులు అందజేస్తామని చెప్పారు. సరదాగా కాసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సానా సతీష్, హీరో సిద్ధార్థ్ నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## దిల్లీలో పొగమంచు ఎఫెక్ట్.. 110 విమానాలు రద్దు.. 370 సర్వీసులు ఆలస్యం

మొదటి పేజీ తరువాయి

దిల్లీలోని ఇందిరాగాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు నుంచి నిత్యం దాదాపు 1300 విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దిల్లీతోపాటు ఉత్తరాది నగరాల్లోనూ మంచు తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రతికూల వాతావరణంతో అనేక రైలు సర్వీసులు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరోవైపు, దేశ రాజధానిలో గాలినాణ్యత ఆందోళనకర స్థాయిలో కొనసాగుతోంది. నగరంలోని 16 పర్యవేక్షణ కేంద్రాల్లో ఏక్యూఐ అత్యంత తీవ్రంగా ఉండగా.. మిగతా ప్రాంతాల్లో తీవ్రంగా ఉన్నట్లు సమాచారం.

## రైల్వే ఛార్జీల పెంపు.. ఈనెల 26 నుంచి అమల్లోకి..!

మొదటి పేజీ తరువాయి

తాజా మార్పుల ప్రకారం.. లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీల కంటే తక్కువ దూరం ప్రయాణికులకు ఎలాంటి ఛార్జీలు పెంచలేదు. అంతకంటే ఎక్కువ దూరం వెళ్లే.. ఆర్డినరీ క్లాస్ రైలు టికెట్ ధర కిలోమీటరకు 1 పైసా చొప్పన పెంచింది. మెయిల్/ఎక్స్‌ప్రెస్ ఏసీ, నాన్-ఏసీ రైళ్లలో కిలోమీటరకు 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్-ఏసీ ట్రైన్‌లో 500 కి.మీ దూరం ప్రయాణించే వారు అదనంగా రూ. 10 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 26 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులతో రైల్వేకు దాదాపు రూ. 600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని రైల్వేశాఖ అంచనా వేస్తోంది.

## 'వీబీ-జీ రామ్ జీ' బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం

మొదటి పేజీ తరువాయి

ఇటీవల జరిగిన శీతాకాల సమావేశాల్లో విపక్షాల నిరసనల నడుమే ఈ బిల్లు ఉభయసభల ఆమోదం పొందింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావుడిగా బిల్లులకు ఆమోదం తెలపడం అప్రజాస్వామికమంటూ విపక్షాలు ఉభయసభల్లోనూ నిరసన తెలిపాయి. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న 'మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' (ఎంజీనరేగా) చట్టాన్ని రద్దుచేయడం సరికాదంటూ ఆందోళన చేపట్టాయి. లోక్‌సభలో స్పీకర్ స్థానం వద్దకు వెళ్లి బిల్లు ప్రతుల్ని చించి విసిరేశాయి. రూ. 10-11 లక్షల కోట్లను కేవలం కూలీలకిచ్చే వేతనాలపై ఖర్చుపెట్టడం కాకుండా శాశ్వత ఆస్తుల్ని సమకూర్చాలనే ఉద్దేశంతో, ఎంతో లోతుగా చర్చించాకే బిల్లు తయారుచేశామని కేంద్ర మంత్రి చౌహాన్ విపక్షాలకు వివరణ ఇచ్చారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా 22.64లక్షల మందికి వైద్య సేవలు: నారా భువనేశ్వరి

మొదటి పేజీ తరువాయి

రంపచోడవరం: అల్లూరి జిల్లా రంపచోడవరంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆదివాసీలు.. భువనేశ్వరికి కొమ్ము నృత్యంతో ఘనస్వాగతం పలికారు. జీఎస్ఎల్ అండ్ జీఎస్ఆర్ హాస్పిటల్స్ సహకారంతో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి స్థానికులు భారీగా తరలి వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. శిబిరానికి వచ్చిన స్థానికులతో భువనేశ్వరి ఆప్యాయంగా మాట్లాడారు. శిబిరంలో 12 రకాల వైద్య సేవలు చేయించుకునేందుకు వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి రంపచోడవరంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఇప్పటి వరకు 16,365 హెల్త్ క్యాంపుల ద్వారా 22.64లక్షల మందికి వైద్య సేవలు అందించామని తెలిపారు. రూ. 2.97 కోట్ల విలువైన మందులు ప్రజలకు పంపిణీ చేశామన్నారు. మొబైల్ క్యాంపుల ద్వారా మారుమూల ప్రాంతాల్లో కూడా వైద్య సేవలు అందించినట్టు చెప్పారు.

## ఎస్ఎల్‌బీసీ, దిండి ప్రాజెక్టులు కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు?: ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్.. పాలమూరు, ఎస్ఎల్‌బీసీ, దిండి ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని తెలంగాణ నీటిపారుదలశాఖ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించి కేసీఆర్ చేసిన విమర్శలపై మంత్రి ఉత్తమ్ స్పందించారు. "పాలమూరు, దిండి, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టులు ఎందుకు పూర్తి చేయలేదని మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల ప్రజలు కేసీఆర్‌ను ప్రశ్నిస్తున్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో అవాస్తవాలు చెప్పడం పదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన కేసీఆర్‌కు తగదు. రూ. లక్షల కోట్లు అప్పులు తెచ్చినా.. ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు కూడా పూర్తిచేయలేదు. కృష్ణా జలాలు కాపాడుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా ముందుకెళ్తోంది. కృష్ణా జలాల విషయంలో పాలమూరు, నల్గొండ జిల్లాలకు అన్యాయం చేసింది కేసీఆరే. రాష్ట్ర ఏర్పాటుకు ముందున్న పెండింగ్ ప్రాజెక్టులను కేసీఆర్ ఎందుకు పూర్తి చేయలేదు? తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కేసీఆర్.. రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోవడానికి కారణం కేసీఆర్. కూలిపోయిన ప్రాజెక్టులు కట్టి ఇప్పుడు ఇరిగేషన్ గురించి మాట్లాడుతున్నారు. కాళేశ్వరం నిర్మాణ తీరును నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ, సుప్రీంకోర్టు జడ్జి కూడా తప్పుబట్టారు. కమీషన్ల కోసమే ఆ ప్రాజెక్టు అంచనాలు పెంచారు" అని మంత్రి ఉత్తమ్ విమర్శనాస్త్రాలు సంధించారు.

## ఆ యుద్ధంలో పోరాడిన బెటాలియన్.. ఇప్పుడు త్రిపురలో ఉంది - సీఎం సాహా

బంగ్లాదేశ్‌లో ఇటీవల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఈశాన్య రాష్ట్రాలు అప్రమత్తమయ్యాయి. తాజా పరిణామాలపై త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సాహా కీలక వ్యాఖ్యలు చేశారు. 1971లో భారత్-పాక్ యుద్ధంలో పోరాడిన సైనిక బెటాలియన్‌ను ఈశాన్య రాష్ట్రంలో మోహరించామన్నారు. భాజపా లీగల్ సెల్ అగర్తలాలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో సాహా ఈ విధంగా మాట్లాడారు.

బంగ్లాదేశ్‌లో ఇటీవల చోటుచేసుకుంటున్న ఘటనలు, వాటి ప్రభావం దిల్లీపై పడే అవకాశమున్న నేపథ్యంలో క్షేత్రస్థాయి నివేదికలను పంపిస్తున్నానని త్రిపుర సీఎం పేర్కొన్నారు. ముక్తి వాహిని (బంగ్లాదేశ్ విముక్తి పోరాటంలో కీలక పాత్ర



పోషించిన సాయుధ గెరిల్లా దళం)కి శిక్షణ ఇచ్చి, 1971 యుద్ధంలో పాల్గొన్న భారత సైన్యానికి చెందిన అదే బెటాలియన్ ఇప్పుడు రాష్ట్రంలో ఉందన్నారు.

'సెక్యులర్' పాట పాడాలంటూ నన్ను వేధించారు: బెంగాలీ సింగర్ ఆరోపణలు "అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఆర్మీ లేదని ప్రజలు అంటున్నారు. ఈ రోజుల్లో యుద్ధం చేసేందుకు భౌతికంగా అక్కడ ఉండాల్సిన అవసరం లేదు. శత్రువులను మట్టుపెట్టడానికి ఒక్క మీట నొక్కితే చాలని ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. షేక్ హసీనా దేశం విడిచిన తర్వాత అక్కడి పోలీసులు, ఆర్మీ మౌనంగా ఉండిపోగా.. వేలాది మంది ఫండమెంటలిస్టులు, నేరస్థులు, చోరీలకు పాల్పడిన వారు జైళ్లనుంచి బయటకు వచ్చారు. భారత్ ఎదుగుదలను ఓర్వలేని కొన్ని శక్తులు తాత్కాలిక సారథిని నియమించాయి" అని మానిక్ వెల్లడించారు. బంగ్లాదేశ్‌లో అస్థిరతను పాకిస్థాన్ ప్రేరేపణలే కారణమన్నారు.

### ఆ వార్తలు అవాస్తవం..బంగ్లా హైకమిషన్ వద్ద నిరసనలపై విదేశాంగ శాఖ

దిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వెలుపల జరిగిన నిరసన ల్లో ఎటువంటి భద్రతా లోపం తలెత్తలేదని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. దిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ బయట ఉన్న కంచెలను ఆందోళనకారులు ధ్వంసం చేసి, లోపలికి చొరబడడానికి ప్రయత్నాలు చేసినట్లు బంగ్లాదేశ్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తమని విదేశాంగశాఖ ప్రతినిధి రణధీర్ జయస్వాల్ స్పష్టం చేశారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా అక్కడి మీడియా అబద్ధపు ప్రచారాలు చేస్తోందన్నారు. బంగ్లా హైకమిషన్ వద్ద ఎవరూ నిబంధనల ఉల్లంఘనకు పాల్పడలేదన్నారు.

బంగ్లాదేశ్‌లో దీపూ చంద్ర దాస్ అనే మైనారిటీ యువకుడి హత్యకు వ్యతిరేకంగా శనివారం సాయంత్రం దిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ ముందు దాదాపు 20-25 మంది యువకులు గుమిగూడి శాంతియుతంగా నినాదాలు చేసినట్లు రణధీర్ పేర్కొన్నారు. కొన్ని నిమిషాల తర్వాత అక్కడ ఉన్న భద్రతా సిబ్బంది వారిని చెదరగొట్టారన్నారు. అయితే వారు అక్కడి నిబంధనలు ఉల్లంఘించడానికి, కంచెను దాటడానికి ఎటువంటి ప్రయత్నాలు చేయలేదన్నారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్య ఆధారాలు సోషల్ మీడియాలో అందరికీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# కోలాహలంగా వైఎస్సార్ సీపీ అధినేత "వైయస్ జగన్" జన్మదిన వేడుక

- జిల్లా వ్యాప్తంగా ఆనందోత్సాహాలతో ర్యాలీలు,అన్న,వస్త్ర దానం
- ప్రజా సంక్షేమ,అభివ ృద్ధి ప్రదాత వైయస్ జగన్ మోహన్ రెడ్డి: మాజీ ఎమ్మెల్యే "సత్తి"






**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (అనపర్తి,బిక్కవోలు,రాజమహేంద్రవరం):** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుక తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు కోలాహలంగా నిర్వహించారు. ఆదివారం రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గంలో పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఎక్కడికక్కడ ఘనంగా నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గంలో పెద్ద ఎత్తున జగన్ జన్మదిన వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సంక్షేమం,అభివ ృద్ధి కోసం పరితపిస్తూ ప్రజల పక్షాన నిలిచిన మహానేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఆదివారం వైఎస్సార్ సీపీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా,అనపర్తి నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అనపర్తి,రాజమహేంద్రవరం, రాజమహేంద్రవరం రూరల్, రాజానగరం ఇంకా పలు నియోజకవర్గాల్లో వైసిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులు బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. చాలా చోట్ల పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. కాగా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామిడాడలో వైసీపీ శ్రేణుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్ జగన్ జన్మదిన వేడుకలో మాజీ ఎమ్మెల్యే, హ్యాపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. అదే విధంగా నియోజకవర్గ కేంద్రం అనపర్తి వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ప్రజా సంక్షేమ రథసారథి, అభివ ృద్ధి ప్రదాత వైయస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి వైఎస్ జగన్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బిక్కవోలు మండలం తొస్సిపూడిలో అన్నదానం, పేదలకు వస్త్ర దానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అనపర్తి మండల కన్వీనర్ సత్తి రామక ృషా?రెడ్డి(రాంబాబు), జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ క ృషా?రెడ్డి, పార్టీ అనపర్తి పట్టణ అధ్యక్షులు, రంగంపేట మండలం ఇంచార్జ్ నల్లమిల్లి మురళీమోహన్ బాలక ృషా?రెడ్డి, జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్ వారా కుమారి, వెలగల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎంపీటీసీ కొండేటి భీమేష్, ఇంకా నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

# హైదర్నగర్ లో ఆంధ్ర హౌస్ రెస్టారెంట్ ప్రారంభం...

**– ముఖ్య అతిథులుగా పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ లు హాజరు...**




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ లోని హైటెన్షన్ లైన్ లో మొర నవీన్, ఆయన మిత్రులు రవి అడపా, ఎస్ శ్రీనివాస్, కాటంరెడ్డి లు కలిసి ఏర్పాటు చేసిన ఆంధ్రా హౌస్ రెస్టారెంట్ ను శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే పిఎసి చైర్మన్ అరికపూడి గాంధీ, టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ , హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ రావు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావులతో కలిసి ప్రారంభించారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేర్లింగంపల్లి**
చందానగర్ లో బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహం వద్ద, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసిన నరాల మహేశ్వర రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ, కన్వీనర్. నాగేటి నారాయణ, గంగుల తిమ్మారెడ్డి, వసంత రావు, వరప్రసాద్ రావు, అఖిలేశ్వర్ రెడ్డి, నారాయణ రెడ్డి, రంగారెడ్డి, జనన్న అభిమానులు, యస్ ఆర్ అభిమానులు,తహదితరులు పాల్గొన్నారు

# సర్పంచిగా గెలిచిన యాదవ రెడ్డికి కృషిత్ నగర్ బి బ్లాక్ ఘనంగా సన్మానం





**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి**
క ృషినగర్ బి బ్లాక్ కమిటీ ప్రధాన కార్యదర్శి యాదవ రెడ్డి తన్న స్వగ్రామంలో అంగడి చిట్టెంపల్లి సర్పంచ్ గా విజయము సాధించరు. అంతేకాకుండా భారీ మెజార్టీ తో గెలవడం తో పాటు పది వార్డులలో 9 వార్డు సభ్యులను గెలిపించుకొని కైవసం చేసుకున్న సర్పంచ్ యాదవ రెడ్డికి క ృషినగర్ బి బ్లాక్ కమిటీ అధ్యక్షుడు గున్నాల అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో బి బ్లాక్ కమిటీ గౌరవ అధ్యక్షులు వెంకన్న, సలహాదారులు వెంకట్ రాములు, మహేష్ , కోశాధికారి శరత్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరమేష్ ,ఉపాధ్యక్షులు ఉదయ్, సాయి రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి సంతోష్, మాల కొండయ్య , వికాస్, ఆదినారాయణ, పని కుమార్, ప్రవీణ్, సందీప్, కిరణ్ రవి తోపాటు సభ్యులు ఘనంగా శాలువతో సత్కరించి సన్మానించారు.

# సిద్ధివినాయక ఆలయంలో ఘనంగా సంకీర్తన




**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 21:** జహీరాబాద్ సమీపంలోని రేజింతల్ శ్రీ సిద్ది వినాయక దేవస్థానం 226 వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నాడు లక్ష పుష్పాలతో అలంకరించి అర్చన జరిపారు. స్వయంభువు గా వెలసిన శ్రీ సిద్ది వినాయకుడికి వివిధ వరా?ల పుష్పాలతో అందంగా అలంకరించి జయంతి ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ క్రమంలోనే సిద్ది వినాయక ఆలయం లో జహీరాబాద్ హారేక ృష? మూమెంట్ బ ృందం సంకీర్తన కార్యక్రమం నిర్వహించింది. బ ృందం ఆలపించిన కీర్తనలకు మందిరానికి వచ్చిన భక్తులు సైతం న ృత్యాలు చేస్తూ భక్తి భావంలో మునిగిపోయారు. రసరమ్య కీర్తనలకు అనుగుణంగా భక్తులు లయ బద్ధంగా అడుగులు వేస్తూ తన్మయ్యత్వంలో మైమరచిపోయారు. ఈ క్రమంలోనే భక్తులకు గరగుడి ప్రవేశం కల్పించి పుష్పార్చన చేయించారు. తదనంతరం భక్తులకు మహాప్రసాదాన్ని అందజేశారు.

# అయ్యప్ప స్వామి పూజకు హాజరైన సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్!!!



**సనత్ నగర్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) డిసెంబర్ 21**
సనత్ నగర్ లోని సాయిబాబా నగర్ లో ఆదివారం అర్జున్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజకు మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. స్వామికి పూజ నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను నిర్వాహకులు సన్మానించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ ఎస్ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఖలీల్, రాజేష్ ముదిరాజ్, కూతురు నర్సింహ, వనం శ్రీనివాస్, గోపిలాల్ చౌహన్, హరిసింగ్ తదితరులు ఉన్నారు.



## బేగంపేట లో...

బేగంపేట డివిజన్ లోని భగవంతాపూర్ లో శివ కుమార్ ఆద్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పూజలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీహరి, శేఖర్, ఆరీఫ్, అఖిల్, శ్యామ్ తదితరులు ఉన్నారు

# బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభ చూపిన కూకట్పల్లి ఫోర్త్ ప్లేస్ విద్యార్థిని విద్యార్థులు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
కూకట్పల్లిలోని షటిల్ కోర్ట్ కమ్యూనిటీ హాల్ ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ షోతో ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో దాదాపు 30 విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ కనబరిచి బెల్ట్ సర్టిఫికెట్లు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కెపిహెచ్బి కాలనీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్ అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కోదండ రామయ్య, రుద్రం మస్తాన్, ఆనంద్, సూరిబాబు, సత్య శ్రీనివాస్, భాష, పేరెంట్స్ అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు పాల్గొని విద్యార్థులకు బెల్టు సర్టిఫికెట్ అందించారని హైదరాబాద్ ఇంచార్జ్ ప ృధ్వీరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జాం నియర్ క్లబ్బు ఫౌండర్ అబ్దుల్ నబీ సారిద్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కరాటే మాస్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

# భాగ్ అమీర్లో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
అఖిలభారత అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు అరుణ్ గురుస్వామి అమర్నాథ్ గురు స్వామి ల ఆశీస్సులతో, భార్గవ్ శర్మ గారి కరకమలములచే బాగ్ అమీర్లో కనపర్తి నరసింహ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి అష్టాదశ కలశపూజ 18వ మహా పడిపూజ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో శ్రీ సాయి మణికంఠ భజన మండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తి భజన పాటలతో ఆ ప్రాంతమంతా అయ్యప్ప నామస్మరణతో మార్మోగుతూ భక్తి పరవశంతో నిండిపోయింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నరసింహచారి ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు గురు స్వామి మహా పడిపూజ మహోత్సవంలో పాల్గొని అయ్యప్ప స్వామి వారి అనుగ్రహాన్ని పొందారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్న రాజేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభ్రాత ృత్వం, ధర్మ మార్గం మరింత బలపడాలని ఆకాంక్షించారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతలో మంచి సంస్కారాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

# నాంపల్లి కోర్టుకు హాజరైన సిఎం రేవంత్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ పక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది. సీఎం హాజరుతో కోర్టు పరిసరాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. మీడియా, సామాన్యులను కోర్టు హాల్ సమీపంలోకి అనుమతించలేదు. కాంగ్రెస్ నేతలు ఈ కేసులను రాజకీయ కుట్రతో మోపినవని విమర్శిస్తున్నారు.

# కృష్ణభక్తిభావనతోనే ఆధ్యాత్మిక స్థితి



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 21:**
కృష్ణభక్తిభావనలో పరిపూర్ణ స్థితిని కలిగినట్టి వాడే దివ్యమైన ఆధ్యాత్మిక స్థితిలో కొనసాగుతాడని సంగారెడ్డి జిల్లా కంది హారేకృష్ణ టెంపుల్ ప్రతినిధి శ్రీ గోకులేష్ ప్రభుజీ వ్యాఖ్యనించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం నాడు పట్టణం లోని మహీంద్రా కాలనీ శ్రీ వెంకటేశ్వరాలయంలో 186 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో భక్తులనుద్దేశించి ప్రవచించారు. మనోజనీతమైన సర్వ విధ కామములను త్యజించినపుడే ఈ స్థితి సాధ్యపడుతుందని పేర్కొన్నారు. కృష్ణ భక్తిలో నియుక్తుడైన మనిషికి ఇంద్రియ పరమైన కోరికలు అణచివేయబడుతాయన్నారు. శ్రీకృష్ణుడి దాసుడిగా మారినప్పుడే భక్తుడు ఆత్మ, జీవాత్మ, పరమాత్మ గురించి అవగతం అవుతుందని చెప్పారు. శ్రీల ప్రభుపాదుల ఆదేశానుసరం ప్రతి సంవత్సరం గీతా మాసం సందర్భంగా భగవద్గీత పుస్తకాలను వివిధ ప్రాంతాల భక్తులకు అందజేయాలనీ, ఇదే క్రమంలో నగర సంకీర్తన బృందాన్ని కోరారు. నిద్రావస్థలో ఉన్న యువతను ఆధ్యాత్మికత వైపు మల్లించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. అంతకు ముందు మహీంద్రా కాలనీలోని వివిధ కూడళ్ళలో నృత్యాలు చేస్తూ రసరామ్య గీతాలతో శోభాయాత్ర నిర్వహించారు. హుగెల్లి లోనూ పల్లె సంకీర్తన
జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో పల్లె సంకీర్తన వైభవంగా జరిగింది. ఆంజనేయ ఆలయజం నుండి శోభాయాత్ర బయలు దేరి పల్లె పరిసరాలను కలియ తిరుగుతూ శోభాయాత్ర జరిపారు. హరినామ స్మరణతో గ్రామమంతా మారుమోగింది.

తెలుగు-వెలుగు

సోమవారం డిసెంబర్ 22 2025

# విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక ఎజెండాను రూపొందించాలి.

» యూనివర్సిటీల అభివృద్ధి పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న సవతి తల్లి ప్రేమను విడనాడాలి
» యూనివర్సిటీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికై సంఘటితంగా పోరాడుదాం.
» పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు.

**హనుమకొండ డిసెంబర్ 21 తెలుగు వెలుగు.**
విశ్వవిద్యాలయాల అభివృద్ధి పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తున్నాయని, తక్షణమే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ప్రత్యేక ఎజెండాను రూపొందించి అమలు చేయాలని
పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బి. నరసింహరావు డిమాండ్ చేశారు.
ఆదివారం కాకతీయ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) కేయూ కార్యవర్గ సమావేశం బి. బాలకృష్ణ అధ్యక్షతన జరిగింది.




ఈ సందర్భంగా బి. నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఓయూ అభివృద్ధికి 1000 కోట్ల నిధులు కేటాయించడం మంచి పరిణామమే కానీ ఇతర విశ్వవిద్యాలయాల అభివృద్ధి పట్ల సవతి తల్లి ప్రేమను చూపటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం యుజిసి అధికారులు వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం, పి.డి.ఎస్.యు. రూపొందించిన యూనివర్సిటీ విద్యార్థుల ఎజెండా అమలు కోసం యూనివర్సిటీ విద్యార్థులంతా సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
రాష్ట్రంలో ఒక్కోక్క యూనివర్సిటీ కి 1000 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలి. యూనివర్సిటీ విద్యార్థుల మెస్ బకాయిలన్నింటిని రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి.
యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదికన భర్తీ కోసం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలి
సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులన్నింటినీ రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి.
జాతీయస్థాయి ఫెలోషిప్ లు లేని పీహెచ్.డి. విద్యార్థులందరికి రాష్ట్ర ప్రభుత్వం నెలకు 35వేల రూపాయలు ఫెలోషిప్ ఇవ్వాలి. పీజీ విద్యార్థులకు నెలకు 5వేల రూపాయలు స్కాలర్షిప్ ఇవ్వాలి.
బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎల్.ఎల్.బి, మరియు ఇతర టెక్నికల్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ఉచితంగా ల్యాప్ టాప్ లు ఇవ్వాలి. యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హెల్త్ ఇన్సూరెన్స్ చేయించాలి.
మెస్ డిపాజిట్ విధానాన్ని రద్దు చేయాలి.
యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థికి హాస్టల్ వసతి కల్పించాలి. యూనివర్సిటీ విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించాలి. యూనివర్సిటీ హాస్టల్స్ లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలి.
కె.యు. లో బాలికల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించాలి. కో ఎద్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినీలకు హాస్టల్ నుండి వాహన సౌకర్యం కల్పించాలి.
కేయూ లో 3 మరియు 5 సంవత్సరాల ఎల్.ఎల్.బి కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులకు యూనివర్సిటీలోనే విద్యా బోధన మరియు హాస్టల్ వసతి కల్పించాలి.
కేంద్ర ప్రభుత్వం
యు.జి.సి. నూతన ముసాయిదాను తక్షణమే రద్దు చేయాలి.
ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. రాష్ట్ర నాయకులు బి. అజయ్, కేయూ ప్రధాన కార్యదర్శి వి. కావ్య, ఉపాధ్యక్షులు పి.అనూష, లోకేష్, యాదగిరి,సహాయ కార్యదర్శులు గణేష్, పృధ్వీరాజ్, వంశీ,కోశాధికారి సంగీత, నాయకులు శ్రీకాంత్ ,నాగరాజు, అనిల్, వంశీ, నందు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యం వ్యాపారం కాదు - అది ప్రజల ప్రాథమిక హక్కు!








**విజయవాడ, తెలుగు వెలుగు ప్రతినిధి డిసెంబర్ 21:**
ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ పద్ధతిలో ప్రైవేటీకరించే నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కు తీసుకోవాలి!!
ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పి డి ఎస్ ఓ) ఆధ్వర్యంలో ఈరోజు రాఘవయ్య పార్క్ సమీపంలోని బాలోత్సవ భవన్ నందు "వైద్య విద్య ప్రైవేటీకరణ - సమాజంపై దాని ప్రభావం" అనే అంశంపై రాష్ట్ర సెమినార్ ను నిర్వహించడం జరిగింది.
పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.భాస్కర్ అధ్యక్షత వహించిన ఈ సెమినార్ కు ప్రధాన వక్త గా విచ్చేసిన ఘంటా వెంకట్రావు గారు మాట్లాడుతూ " వైద్య విద్య లో 107, 108 జీవోలను తీసుకువచ్చి సెల్ ఫైనాన్స్ పద్ధతిని జగన్ ప్రవేశపెట్టగా వాటిని పూర్తిగా రద్దు చేసి 100% ప్రభుత్వ సీట్లుగానే ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నేడు అదే విధానాల్ని అవలంబిస్తూ వైద్య విద్యని మరింత కార్పొరేటైజ్ చేయుటకు పిపిపి పద్ధతిని ప్రవేశపెట్టిందని, ప్రభుత్వ కాలేజీలోని సీట్లను అమ్మడం అన్యాయమని, వైద్య విద్యను ప్రైవేటీకరిస్తూ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాడటమే మార్గం" అనిఅన్నారు
ప్రభుత్వం మెడికల్ కాలేజీల పరిరక్షణ కమిటీ కన్వీనర్ అలా వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ "ప్రైవేట్, కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చి పెట్టడం కోసమే పీపీపీ పద్ధతినీ ఎంచుకున్నారని, ప్రైవేటు కాలేజీలు ఫ్రీ సీట్ల కోసమే లక్షలు వసూలు చేస్తున్నాయని, సంపద సృష్టిస్తామని చెబుతూ సంపద మొత్తాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెడుతున్నారని, అందులో భాగంగానే ఇటీవల ప్రారంభించిన ఐదు మెడికల్ కాలేజీల్లో పీజీ సీట్లను సైతం అమ్మకానికి పెట్టారని ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఈ విధానాలకు వ్యతిరేకంగా అందరం కలిసి పోరాటం చేయాలన్నారు.
పిడిఎస్ఓ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.సురేష్ మాట్లాడుతూ " పాలకులు వైద్య రంగాన్ని వ్యాపారంగా మార్చి, పేదలకు వైద్య సేవలను దూరం చేస్తోందనీ,వైద్య విద్య లక్షల రూపాయల భారంగా మారడంతో, పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ కలగానే మిగులుతోందనీ, పేదలకు వైద్యాన్ని, విద్యార్థులకు వైద్య విద్య అవకాశాలను దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలను పిడిఎస్ఓ తీవ్రంగా ఖండిస్తూ, 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను పిపిపి పద్ధతిన ప్రైవేటీకరించే నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకావాలని,107,108 జీవో లను రద్దు చేసి 100% MBBS సీట్లను ప్రభుత్వ కోటాలోనే ఇచ్చేంతవరకు పిడిఎస్ఓ తమ పోరాటాలని కొనసాగిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పూర్వ రిజిస్టర్ కె.శంకర్ గారు, సామాజిక కార్యకర్త కొల్ల రాజమోహన్ గారు, ఓపిడిఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హనుమంతరావు గారు మాట్లాడగా పిడిఎస్ఓ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను వైద్య విద్య ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 10 తీర్మానాలను ప్రవేశపెట్టారు.
5

# చతిస్గడ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో తుపాకి మిస్ ఫైర్

## - డి ఆర్ జి జవాన్ మృతి

**తెలుగు వెలుగు నారాయణపూర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21, 2025**
నారాయణపూర్ డి ఆర్ జి బృందం నారాయణపూర్ జిల్లాలోని చోటాడోంగర్ పోలీస్ స్టేషన్ ప్రాంతంలో ఏరియా డామినేషన్ ఆపరేషన్ కోసం బయలుదేరింది.
ఈరోజు, డిసెంబర్ 21, 2025న, ఆపరేషన్ పూర్తయిన తర్వాత, క్యాంప్ కడ్నార్ వద్ద జట్టు వాహనం ఎక్కుతున్నప్పుడు ప్రమాదవశాత్తు ఒక ఆయుధం పేలింది, దీని ఫలితంగా నారాయణపూర్
డి ఆర్ జి కానిస్టేబుల్ బల్దేవ్ సింగ్ హుర్రా తల దగ్గర బుల్లెట్ గాయం అయింది.గాయపడిన కానిస్టేబుల్ బల్దేవ్ సింగ్ హుర్రాను వెంటనే ధౌరాయ్ ఆసుపత్రికి తరలించారు, అక్కడ అతనికి ప్రథమ చికిత్స అందించారు, కానీ అధిక రక్తస్రావం కారణంగా చికిత్స సమయంలో విషాదకరంగా మరణించారు.

# గాదె ఇన్నయ్య అరెస్ట్ ను ఖండిస్తున్నాం.

## - సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు.




**హైదరాబాద్ డిసెంబర్ 21 తెలుగు వెలుగు.**
తెలంగాణా ఉద్యమ కారుడు,ప్రజాతంత్ర వాది గాదె ఇన్నయ్య ను NIA ఉపా చట్టం కింద అరెస్టు చేయడం దుర్మార్గమని సిపిఐ (యమ్. యల్ ) మాస్ లైన్ ఖండించింది.
కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను టార్గెట్ చేసి నిర్మూలన చేయాలని పిలుపునిచ్చి , నరమేధాన్ని అమలు చేస్తోంది. దానిని వ్యతిరేకిస్తున్న వారిపై కక్షసాధింపు చర్యలు ప్రారంభించింది.అందులో భాగంగానే గాదె ఇన్నయ్య ,మరికొందరి పై ఉపా కేసు బనాయింపు. ఈ కేసును ఉపసంహరించుకుని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కోరుతున్నాం.

# రామడుగు మండలంలో హత్య కేసు ఛేదన - ఐదుగురు నిందితుల అరెస్ట్

**కరీంనగర్, తెలుగు వెలుగు క్రైమ్ రిపోర్టర్ డిసెంబర్ 21**
రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గాదె అంజయ్య (36) అనుమానాస్పద మృతి కేసును పోలీసులు ఛేదించారు. అక్రమ సంబంధానికి అడ్డు వస్తున్నాడనే కారణంతో తండ్రి, భార్యే సుపారీ ఇచ్చి అంజయ్యను హత్య చేయించినట్లు విచారణలో తేలింది. ఈ దారుణానికి పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

**- ఘటన వివరాలు:**
పోలీసుల కథనం ప్రకారం.. లక్ష్మీపూర్ నివాసి గాదె లచ్చయ్య (63) తన కోడలు శిరీషతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. 2017లో ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లిన అంజయ్య, 2019లో తిరిగి వచ్చిన తర్వాత తండ్రి, భార్యల మధ్య ఉన్న సంబంధాన్ని చూసి వారిని మందలించాడు. దీనితో తమ సాన్నిహిత్యానికి అడ్డుగా ఉన్న అంజయ్యను వదిలించుకోవాలని తండ్రి, భార్య పథకం వేశారు.

**- రూ. 3 లక్షలకు సుపారీ:**
నేరుగా చంపితే అనుమానం వస్తుందని భావించిన లచ్చయ్య, అదే గ్రామానికి చెందిన కొలిపాక రవి సహాయంతో సుపారీ గ్యాంగ్‌ను సంప్రదించాడు. రవి తన బంధువైన ఉప్పరపల్లి కోటేశ్వర్, అతని స్నేహితుడు మహమ్మద్ అబ్రార్‌లకు అంజయ్యను చంపేందుకు రూ. 3 లక్షల ఒప్పందం కుదుర్చుకున్నాడు. అంజయ్యతో స్నేహం పెంచుకున్న కోటేశ్వర్, అబ్రార్‌లు గత కొన్ని రోజులుగా అతనితో కలిసి మద్యం సేవించేవారు.

**- పథకం ప్రకారం హత్య:**
ఈ నెల 02వ తేదీన మద్యం తాగుదామని అంజయ్యను ఊరి చివర కెనాల్ సమీపంలోకి పిలిచారు. అక్కడ అతనికి అమితంగా మద్యం తాగించి, మత్తులోకి జారుకున్న తర్వాత కోటేశ్వర్ గొంతు నులమగా, అబ్రార్ చేతులు పట్టుకుని అంజయ్యను హతమార్చారు. నిందితుడు రవి దగ్గరుండి ఈ విషయాన్ని లచ్చయ్యకు చేరవేశాడు. సాక్ష్యాలను మరుగుపరచడానికి చీకటి పడిన తర్వాత మృతదేహాన్ని D-8 కెనాల్‌లోకి తోసేశారు.


**- పోలీసుల దర్యాప్తు:**
తేదీ 05-12-2025న కాలువలో శవం దొరకడంతో, ప్రమాదవశాత్తు పడి చనిపోయాడని నమ్మించేందుకు నిందితులు ప్రయత్నించారు. అయితే, పోలీసుల లోతైన విచారణలో లచ్చయ్య, శిరీషల ప్రవర్తనపై అనుమానం రావడంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు నిజం బయటపడింది.

**- అరెస్టయిన నిందితులు:**
- గాదె లచ్చయ్య (63)(మృతుడి తండ్రి)
- గాదె శిరీష(32) (మృతుడి భార్య)
- ఉప్పరపల్లి కోటేశ్వర్(31) (సుపారీ హంతకుడు)
- మహమ్మద్ అబ్రార్(23) (సుపారీ హంతకుడు)
- కొలిపాక రవి (55)(మధ్యవర్తి)
- స్వాధీనం చేసుకున్న వస్తువులు:
- నేరానికి ఉపయోగించిన ఫోన్లు మరియు బైక్ (TS02L1367).
- నిందితుల వద్ద నుండి సుమారు రూ. 40,000/- నగదు (మిగతా మొత్తం రికవరీ చేయాల్సి ఉంది).

కేసును చాకచక్యంగా ఛేదించిన పోలీస్ అధికారులను ఉన్నతాధికారులు అభినందించారు.

# 2,300 కోట్ల అప్పు తీసుకోనున్న రాష్ట్ర ప్రభుత్వం

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 21,2025**
రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.2,300 కోట్ల అప్పు తీసుకోనుంది. ఈమేరకు మంగళవారం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు ఇండెంటు పెట్టింది. 17 ఏళ్ల కాల పరిమితితో రూ.500 కోట్లు, 23 ఏళ్ల కాల పరిమితితో రూ.800 కోట్లు, 28 ఏళ్ల కాల పరి మితితో రూ.1,000 కోట్ల చొప్పున ఈ రుణాన్ని సేకరించనుంది. తెలంగా ణతో పాటు 15 రాష్ట్రాలు రూ.33,220కోట్ల మేర రుణాలు తీసుకోనున్నాయి.




# హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల నిరసన.

## - హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.

**హనుమకొండ డిసెంబర్ 21 తెలుగు వెలుగు.**
మహాత్మా గాంధీ విగ్రహం వద్ద హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్న స్థానిక శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ప్రధాని స్వర్గీయ మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టగా దేశంలో పేద ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉన్న పథకానికి బీజేపీ కేంద్ర ప్రభుత్వం పేరు మారుస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల దేశ వ్యాప్తంగా వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం జరిగింది రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు నల్ల బ్యాడ్జి కట్టుకుని నిరసన చేపట్టడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్లు కార్పొరేటర్లు జిల్లా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు డివిజన్ మహిళా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# గాదె ఇన్నయ్య ఇంటిపై ఎన్ఐఏ సోదాలు

**తెలుగు వెలుగు హైదరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 21, 2025**
నిరంతరం పేదల కోసం అనాధల కోసం ఆదివాసుల కోసం గొంతెత్తి రాజ్యాన్ని ప్రశ్నిస్తున్న గాదె అన్నయ్య ఇంటిపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఎన్ఐఏ అక్రమ సోదాలు వెంటనే ఆపివేయాలి అని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడి మడుగుల మల్లన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు ! ఈ దేశంలో పోరాడి సాధించుకున్న రాజ్యాంగ హక్కులు అడగడమే పెద్ద నేరంగా భావిస్తున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , అమిత్ షా లు నాడు విదేశీ బ్రిటన్ భారత సంపద దోచుకుంటే నేడు భారత ప్రధానమంత్రి భారత పెట్టుబడి వర్గాలు రాజకీయ



నాయకులు ఈ దేశాన్ని ఈ దేశ సర్వ సంపదలు దోపిడీ చేస్తున్నారు ఈ విధానాలు వ్యతిరేకించిన ప్రజా సంఘాల నాయకులను అక్రమంగా అరెస్టులు చేస్తూ జైల్లో పెడుతున్నారు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం దేశంలో ఈ నిర్బంధాలు ఏ ఉద్యమాలను ఆపలేవు అని తెలంగాణ రాష్ట్ర రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడి మడుగుల మల్లన్న , రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్న కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించారు ! ఈ అక్రమ అరెస్టులను తెలంగాణలో ఏపీలో ఉన్న ప్రజలు ప్రజా సంఘాలు మేధావులు ఖండించాలని పిలుపునిచ్చారు !ఇట్ల - తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడి మడుగుల మల్లన్న , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజన్న

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
సోమవారం డిసెంబర్ 22 2025

## ఆర్మీ అధికారి ఇంట్లో రూ.2 కోట్లు.. లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు




**న్యూఢిల్లీ, తెలుగు వెలుగు ప్రత్యేక ప్రతినిధి డిసెంబర్ 21:**
డిపార్ట్మెంట్ ఆఫ్ డిఫెన్స్ ప్రొడక్షన్స్ లో పనిచేస్తున్న లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మను లంచం తీసుకుంటుండగా సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించగా రూ.2 కోట్లకు పైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థల నుంచి లంచాలు తీసుకుంటున్నారనే ఆరోపణలపై సీబీఐ ఈ చర్యలు చేపట్టింది. ఢిల్లీ, బెంగళూరులలోని దీపక్ సన్నిహితుల ఇళ్లలో కూడా తనిఖీలు జరుగుతున్నాయి.

## రైల్వే ఛార్జీల పెంపు.. ఈనెల 26 నుంచి అమల్లోకి..!

**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి డిసెంబర్ 21,2025**



టికెట్ ధరలను పెంచుతూ భారతీయ రైల్వేశాఖ ప్రకటన చేసింది . ఇవి డిసెంబరు 26 నుంచి అమల్లోకి రానున్నాయి. పెరుగుతున్న ఖర్చులను బ్యాలెన్స్ చేస్తూనే.. ఎక్కువ మంది ప్రయాణికులకు రైల్వే సేవలను చేరువ చేయాలనే లక్ష్యంలో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.
తాజా మార్పుల ప్రకారం.. లోకల్, స్వల్ప దూర ప్రయాణాల టికెట్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. ఆర్డినరీ క్లాస్‌లో 215 కి.మీల కంటే తక్కువ దూరం ప్రయాణికులకు ఎలాంటి ఛార్జీలు పెంచలేదు. అంతకంటే ఎక్కువ దూరం వెళ్లే.. ఆర్డినరీ క్లాస్ రైలు టికెట్ ధర కిలోమీటరకు 1 పైసా చొప్పున పెంచింది. మెయిల్/ఎక్స్‌ప్రెస్ ఏసీ, నాన్-ఏసీ రైళ్లలో కిలోమీటరకు 2 పైసలు చొప్పున ఛార్జీలు పెంచింది. ఇక నాన్-ఏసీ ట్రైన్‌లో 500 కి.మీ దూరం ప్రయాణించే వారు అదనంగా రూ.10 మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఈ నెల 26 నుంచి కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. ఈ మార్పులతో రైల్వేకు దాదాపు రూ.600 కోట్ల మేర అదనపు ఆదాయం సమకూరుతుందని రైల్వేశాఖ అంచనా వేస్తోంది.

## వెరీగుడ్డు అపోహలకు చెక్ పెట్టిన ఎఫ్ఎస్ఎస్ఏఐ

**తెలుగు వెలుగు ఢిల్లీ ప్రతినిధి డిసెంబర్ 21, 2025**



గుడ్లను క్యాన్సర్ ముప్పునకు ముడి పెడుతూ సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు చక్కర్లు కొడుతుండటంపై భారత ఆహార భద్రత, ప్రమాణాల అథారిటీ(ఎఫ్ఎస్ఎస్ఏఐ) స్పందించింది. అవన్నీ తప్పు దోవపట్టించే వార్తలని స్పష్టంచేసింది. దేశంలో లభ్యమవుతోన్న గుడ్లు సురక్షితమైనవని శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. గుడ్లల్లో క్యాన్సర్ కారక పదార్థాలు ఉన్నాయని చెప్పేందుకు ఎలాంటి శాస్త్రీయ ఆధారాలు లేవని పేర్కొంది.
2011లో తీసుకువచ్చిన ఆహార భద్రత నిబం ధనల ప్రకారం.. పౌల్ట్రీ, గుడ్ల ఉత్పత్తి జరిగే అన్ని దశల్లో నైట్రోఫ్యూరాన్ల వాడకాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఎఫ్ఎస్ఎస్ఏఐ వెల్ల డించింది. భారతదేశంలో నియంత్రణ ప్రమా ణాలు అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా ఉన్నాయని పేర్కొంది.

## గాదె ఇన్నారెడ్డి అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం



భారత్ బచావో ప్రధాన కార్యదర్శి, సామాజిక కార్యకర్త గాదె ఇన్నారెడ్డిపై ఎన్ ఐ ఏ పోలీసులు అక్రమ కేసు బనాయించి అరెస్టు చేయడాన్ని పూర్వ విప్లవ విద్యార్థి వేదిక , కన్వీనర్,సాంబమూర్తి. కమిటీ సభ్యులు తీవ్రంగా ఖండిస్తోంది. కామ్రేడ్ కట్టా రామచంద్రా రెడ్డి అంత్య క్రియల సందర్భ?ంగా ఇన్నయ్య మాట్లాడిన మాటల ఆధారంగా ఆయనపై కేసు బనాయించడం అప్రజాస్వామికం.కట్టా రామచంద్రా రెడ్డిది ఎన్ కౌంటర్ కాదని, అతన్ని పట్టుకొని హత్య చేశారనే అనుమానాలను ఇన్నయ్య వ్యక్తం చేశారు. ఇలాంటి ఫేక్ ఎన్ కౌంటర్ల తీరును ఇన్నయ్య తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన మాట్లాడిన మాటల ఆధారంగా క్రూరమైన, రాజ్యాంగ విరుద్ధమైన ఉపా కేసు బనాయించడం బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కేందుకు చేసిన కుట్రనే. ఇది భావప్రకటనా స్వేచ్ఛపై దాడిగానే మేము భావిస్తున్నాం.
ఇన్నయ్య నడుపుతున్న మన ఇల్లు అనే అనాధాశ్రమంలోకి పదుల సంఖ్యలో పోలీసులు ప్రవేశించడం, ఆశ్రమం చుట్టూ పోలీసులను మోహరించడం, ఆశ్రమంలో ఉన్న పిల్లలను, గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రతి ఒక్కరూ ఖండిచాల్సిన చర్య. ఈ అప్రజాస్వామిక చర్యలను ప్రజాస్వామికవాదులందరూ ఖండించాలని, ఇన్నయ్య అరెస్టును వ్యతిరేకించాలని కోరుతున్నాం. ఆయన విడుదలకై రాష్ట్ర ప్రభుత్వం కూడా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేసేందుకు కేంద్రం కుట్ర

**- గాంధీ పేరు తొలగింపుపై కాంగ్రెస్ ధర్నా!**

**తెలుగు వెలుగు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (డిసెంబర్ 21 ,2025)**
కొమరం భీమ్ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేస్తూ,గాంధీ పేరును కేంద్ర బీజేపీ ప్రభుత్వం తొలగించినందుకు నిరసనగా ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు డీసీసీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం భారీ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, మాజీ డీసీసీ అధ్యక్షుడు విశ్వప్రసాదరావు, జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ధర్నా కార్యక్రమానికి ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు . అనంతరం అంబేద్కర్ చౌక్ లో రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా



డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ, గాంధీ కుటుంబం పేరు పలికితేనే బీజేపీ నేతల గుండెల్లో రైళ్లు పరిగెడతాయని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గాడ్సేను పూజించే మనస్తత్వం కలిగిన వారే ఉపాధి హామీ పథకం నుంచి గాంధీ పేరు తొలగించారని విమర్శించారు. ఉపాధి హామీ పథకానికి నిధులను కోత విధిస్తూ కేంద్రం 60 శాతం రాష్ట్రం 40% నిధులు కేటాయించాలని పేర్కొనడం సిగ్గు చేటని అన్నారు. ఉపాధి హామీ పథకం ను నిర్వీర్యం చేసేందుకే, బిజెపి ,కేంద్ర ప్రభుత్వం అన్నిధుల కేటాయింపుల కోత విధించిందని దానికి అనుగుణంగా పార్లమెంటులో బిల్లు పాస్ చేసిందని అన్నారు. గాంధీ పేరు పలికితే ప్రజల హృదయాల్లో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ప్రతిబింబిస్తారని పేర్కొన్నారు.గాంధీ కుటుంబాన్ని ధైర్యంగా ఎదుర్కొనే సత్తా ప్రధాని మోదీకి, హోం మంత్రి అమిత్ షా కు లేదని అన్నారు. ప్రజలకు కనీసం 100 రోజుల ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే బీజేపీ లక్ష్యమని ఆరోపించారు. 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేంద్ర ప్రభుత్వం ఈ పథకానికి నిధుల కోతలు పెడుతూ వస్తోందని తెలిపారు.
అలాగే రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు బీజేపీ తెరలేపిందని, మనుస్మృతిని అమలు చేసేందుకే ప్రమాదకర పన్నాగాలు పన్నుతోందని ఆరోపించారు. కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేసే వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.
మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకానికి తిరిగి గాంధీ పేరు పెట్టేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని, రాహుల్ గాంధీ ప్రధాని కావడం అనివార్యమని ఆత్రం సుగుణక్క ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్యామ్,మాజీ ఎంపీపీ బాలేష్ గౌడ్, ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు చరణ్,జైనూర్ మండల అధ్యక్షుడు ముఖిద్, కెరమెరి మండల అధ్యక్షుడు ఆత్రం కుసుమ్ రావు,తీర్యాని, వాంకిడి మండల అధ్యక్షులు సాగర్, నారాయణ,సీనియర్ నాయకులు, పెందూర్ సుధాకర్, సిడాం తిరుపతి,ఇరుకుల మంగ, వందన, ఇందిరాబాయి, జక్కన్న, సత్తన్న, రాపర్తి మురళి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ తార పాణిగ్రహి ..!!

రంగమెటీయా కొండల్లో పాణిగ్రాహి చిందించిన ఆ నెత్తురు తూర్పు దిక్కున సింధూరమై నేటికియాభైఆరు సంవత్సరాలు గడిచిన. విప్లవస్ఫూర్తితో చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయిన శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటాల్లో కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి ఆట, పాట, మాటలు తూటాలై పేలి విప్లవపోరాట చరిత్రలో నిలిచిపోయాయి పెన్నూ గన్నూ ఏకం చేసి ఉద్యమించిన విప్లవ వీరుడుయన. ప్రజా కవిగా ప్రజా కళాకారుడుగా విప్లవ సాంస్కృతికోద్యమ యోధునిగా వీరోచిత కర్తవ్యంతో ప్రజాఉద్యమంలో నిర్వహించిన పాత్ర నేటికీ కొనసాగుతూనే ఉంది 1969 డిసెంబర్ 22న శ్రీకాకుళం జిల్లా మదసరి రంగమెటీయా కొండల్లో సుబ్బారావు పాణి గ్రహిని బూటకపు ఎన్ కౌంటర్ లో ఆనాటి కాంగ్రెస్ నియంత పాలకులు అమానుషంగా కాల్చిచంపారు. పూజారి ఇంటిలో పుట్టి పెరిగిన పాణిగ్రాహి ఉద్యమ అవసరాల రీత్యా బొడ్డపాడులో దేవాలయ పూజారిగా ఉంటూ మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా బోధనలు చేసేశారు. రాజకీయాలు చెప్పేవారు. అయన చదువు హైస్కూలు తోనే ఆగిపోయినా ఇంగ్లీషు, ఒరియా, హిందీ, బెంగాలీ భాషలు మాట్లాడే వారు. తెలుగు, ఒరియాలలో గేయాలు



రాశారు. బతుకు తెరువుకి బెంగాల్ లోని ఖర్గపూర్ వెళ్లిన పాణిగ్రహి 1957లో ప్లీడరుగారి అబ్బాయి, మిత్రద్రోహి, జ్ఞానయోగి, ఏదిసత్యం, ఏది అసత్యం, మొదలు నాటికలు రాసి నటించి ప్రదర్శించారు. 1960నుండిప్రజాఉద్యమాలకు అంకితమయ్యారు. రిక్షావాలా, కుంకుమరేఖ, ఎండమావులు, విముక్తి, పుణ్యస్థలి లాంటి నాటికలు కాలచక్రం అనే నాటకం రాసి ఉద్యమప్రాంతాల్లో ప్రదర్శించారు. 1969లో ఊపందుకున్న విప్లవోద్యమంతో మమేకమై ప్రజాపోరాటాలలో పాల్గొన్నారు. పక్షవాతానికి గుర్తైనా అస్వస్థతతోనే పోరాటానికి నాయకత్వం వహించారు. పాణిగ్రాహి విప్లవకళాకారుడు ప్రజాఉద్యమాలతో సానబెట్టి జానపద కళారూపాలను జానపథ పోరాట ఆయు ధాలుగా పీడిత ప్రజలకు అందించారు భయం భయం బానిసలను ఎరుపు మయం మానిసులను చేసి కదన కవాతు చేయించారు. ఆయన హరిక థలు శ్రీకాకుళం గిరికథ, బుర్రకథ వ్యూడల్, బూజు దులిపే కుర్రకథలు జాముకు కథలు, ధనిక వర్గ దోపిడి కథలుపై ఆయన ఆట కత్తుల కోలాటం పాట పోరాట ప్రభంజనం ఆయన మాట ఊరికే ఉత్తుంగ జలపాతం ఎరుపంటే కొందరికి భయం భయం / పసిపిల్లలు వారికన్న నయం నయం /ఎరూపులోనే మెరుపుంది పోరాడే శక్తుంది / శ్రమజీవుల హక్కులకై ఎలుగెత్తే అరువుంది./ దిక్కుము క్కులేని జనం ఒక్కొక్కరు అగ్ని కణం / సీట్లమీద కూర్చుండే మంత్రులారా ఖబర్దార్/ కష్టజీవులం మేము కమ్యూనిస్టులం/ అవునన్నా కాదన్నా అదే యిస్తులం / అరచేతిని అడ్డుపెట్టి సూర్య కాంతినా పలేరు/ అరెస్టులను సాగించి ప్రజాశక్తినడ్డలేరు /ఏదేశంలో ఎక్కడేనా దోచుకు తినేవారు మిగిలేరా ఎప్పుడైనా అంటూ ప్రజా కళారూపాలకు విప్లవ రాజకీయాలను మేళవించి పీడిత ప్రజలకు కొత్త ఊపి రులుపోసి వారినిపీడకవర్గాల గుండెల్లో డైన మైట్లగా మార్చిన శ్రీకాకుళం గిరిజన పోరాటాగ్ని జ్వాల పాణగ్రహి కవి రచయిత, నటుడు, ప్రయోక్త కళాకారుడు, గొప్ప ఉపన్యాసకుడు, వైష్ణవ కమ్యూనిస్టు కార్యకర్త పాణిగ్రహి. ఈ విప్లవాగ్నులు ఎచటవని అడిగితే శ్రీకాకుళం వైపు చూడమని చెప్పాలని ప్రపంచ దృష్టిని ఆకర్షించిన కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రాహి జీవితం విప్లవోద్యమంలో ఒక అరుణ రేఖ ఆయన ఒక అరుణతార కత్తిని కలం చేసి కలాన్ని ఉద్యమ బలంగా మలిచి నెత్తూరు చాళ్ళపోస్తూ సాగిన జీవితం ఆదర్శవంతమైన కృషి విప్లవోద్యమంలో సాంస్కృతికోద్యమంలో ఆయనొక మార్గదర్శి.
విప్లవోద్యమ శ్రేణులు సాంస్కృతి కోద్యమ కార్యకర్తలకు సుబ్బారావు పాణిగ్రాహి ఆదర్శప్రాయం పాణిగ్రాహి విప్లవసాంస్కృతిక వారసత్వాన్ని ముందుకు తీసుకపోవాల్సిన అవసరం ఉంది.

**తాటిపాముల రామాచారి**
**కాకతీయ విశ్వవిద్యాలయం వరంగల్**
**, 8978656327**

**(డిసెంబర్ 22 న సుబ్బారావు ప్రాణి గ్రహి. 56 వర్ధంతి సందర్భంగా....)**



## ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 21 (తెలుగు వెలుగు):**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను జిల్లాలోని మందమర్రి పట్టణంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం అభిమానులు మాట్లాడుతూ, వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సుఖసంతోషంగా ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ఆయన తప్పకుండా ముఖ్యమంత్రిగా పదవి చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమాన సంఘం సభ్యులు దుర్గం నాగేష్ నేత, షేక్ అజీమొద్దీన్, సుద్దాల ప్రభుదేవ్, నది పాట రాజ్‌కుమార్, కవి రాజ్ సుందర్, జావిద్ పాషా, లోబో చింటూ, అజయ్, షారూక్ తదితరులు పాల్గొన్నారు.

## రాచపల్లి గ్రామపంచాయతీ మొదటి వార్డు అభ్యర్థి మాకు అశోక్ ఏకగ్రీవం.

**తెలుగు వెలుగు ఇల్లంతకుంట ప్రతినిధి డిసెంబర్ 21,2025**
రాచపల్లి గ్రామపంచాయతీ మొదటి వార్డు అభ్యర్థిగా మాకు అశోకు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నన్ను ఏకగ్రీవంగా ఎన్నికచేసిన వార్డు ప్రజలకు ఓటర్లకు మరియు మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను నా మీద పెట్టుకున్న ఆశలని వమ్ము చేయనని ప్రమాణ పూర్వకంగా తెలియజేస్తున్నాను రాచపల్లి గ్రామపంచాయతీలో ఒకటో వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతాను. ఒకటో వార్డులో అసంపూర్ణంగా మిగిలిపోయిన గ్రామపంచాయతీని పునర్మిస్తానని హామీ ఇస్తున్నాను. ఒకటో వార్డులో ఉన్నటువంటి వేణుగోపాల స్వామి టెంపుల్ ను అంగరంగ



వైభవంగా సుందరంగా తీర్చిదిద్దుతానని వార్డు సభ్యులకు మాట ఇస్తున్నాను. అట్లాగే ఒకటో వార్డులో మిగిలిపోయిన సైడ్ డ్రైనేజీలు,విద్యుత్ దీపాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేస్తానని ప్రమాణ పూర్వకంగా తెలియజేస్తున్నాను. అట్లాగే డిసెంబర్ 22వ తేదీన ప్రమాణస్వీకారం చేస్తున్నాను కాబట్టి ఒకటో వార్డు ప్రజలందరూ పాల్గొనవలసిందిగా పిలుపునిస్తున్నాను ఒకటవ వార్డు అభివృద్ధిలో నాకు తోడ్పాటున అందిస్తారని ఆశిస్తున్నాను.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
సోమవారం డిసెంబర్ 22 2025

# నేడు ప్రజావాణి రద్దు

**– రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నేడు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 లో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు ఈ నెల 22 సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నందున అధికార యంత్రాంగం ఆయా పనులలో నిమగ్నమై ఉంటారని పేర్కొన్నారు. ఈ కారణంగా ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తెలిపారు.

# యోగాతోనే సంపూర? ఆరోగ్యం

**– యోగా గురువు ఎలిగేటి క ృష?**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

యోగాతోనే సంపూర? ఆరోగ్యంగా ఉంటామని యోగా గురువు ఎలిగేటి క ృష? అన్నారు. ఆదివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ లో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా యోగ దినోత్సవంలో అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎలిగేటి క ృష? మాట్లాడుతూ ఇప్పుడు ప్రపంచమంతా యోగా అనే పదమే జపిస్తోందని, మనశ్శాంతి కోసం, ఒత్తిడిని తగ్గించుకోవడం కోసం, పనిలో మంచి ఫలితాల కోసం, ఆరోగ్యం కోసమంటూ రకరకాల కారణాలతో యోగాసనాలు చేస్తున్నారని, యోగకు ఎంత ఖ్యాతి వచ్చిందంటే జూన్ 21 ని అంతర్జాతీయ యోగ దినోత్సవంగా ప్రకటించుకునే అంత స్థాయికి ఎదగడం సంతోషకరమన్నారు. శరీరాన్ని మనసును ఏకం చేయడమే యోగ ఉద్దేశమని, యోగాతోనే సంపూర? ఆరోగ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగాభ్యాసకులు పంపరి దేవయ్య, లింగాల సుదర్శన్, పంపరి నాగరాజు తదితరులున్నారు.

# మద్యం తాగి జైలు పాలు కావద్దు

**– పట్టణ ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ సముద్రాల రాజు**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

మద్యం తాగి వాహనాలు నడిపి జైలు పాలు కావద్దని వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఆర్ఎస్ఐ సముద్రాల రాజు వాహనదారులను హెచ్చరించారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన మందుబాబులకు ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజు కౌన్సిలింగ్ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపవద్దని, తాగి పట్టుబడిన వారిని కోర్టులో ప్రవేశపెడితే జైలు శిక్షతోపాటు జరిమానా విధించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడ్డ దాదాపు 50 మందిని కోర్టులో ప్రవేశపెట్టినట్లు ఎస్సై తెలిపారు.

# బీసీ సర్పంచులు, వార్డ్ మెంబర్లకు ఘన సన్మానం

**– బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పరశురాము**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిసి సర్పంచ్, వార్డ్ మెంబర్లుగా గెలుపొందిన వారిని ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పరశురాము ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పరుశురాము మాట్లాడుతూ రాజన్న సిరిసిల్లా జిల్లా వ్యాప్తంగా 113 గ్రామపంచాయతీలలో 63 బీసీ సర్పంచ్లు గెలుపొందడం చారిత్రాత్మకమని అన్నారు. 75 శాతం కంటే ఎక్కువ బీసీలు విజయం సాధించి బీసీల సత్తా చాటారని, రానున్న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూడా ఇదే ఐక్యతను కొనసాగించి మరింత ఘన విజయం సాధించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం న్యాయ సలహాదారు జెట్టి శేఖర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా, మండల, గ్రామ స్థాయి నాయకులు,మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 40వ జన్మదిన వేడుకలకు ప్రజా వెల్లువ

**– ప్రత్యేక పూజలు ఆశీర్వచనాలు**
**– బీఆర్ఎస్ శ్రేణుల ఉత్సాహం**
**–'ప్రజల కోసం అంకితమైన నాయకుడు'గా ప్రశంసలు**







**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట, డిసెంబర్ 21**

హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రజల మనసులు గెలుచుకున్న ఎమ్మెల్యే శ్రీ పాడి కౌశిక్ రెడ్డి 40వ జన్మదిన వేడుకలు ఇల్లంతకుంటలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు భారీగా తరలిరావడంతో ఇల్లంతకుంట జనసంద్రంగా మారింది. జన్మదిన వేడుకల సందర్భంగా ముందుగా ఇల్లంతకుంటలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే దీర్ఘాయుష్షు, ఆరోగ్యం, నియోజకవర్గ ప్రజల శ్రేయస్సు కోసం ఆలయ అర్చకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయి, గంటల నాదంతో మార్మోగింది.

ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ఆవరణలోనే కేక్ కట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో కార్యక్రమానికి మరింత ఉత్సాహాన్ని నింపారు.

ఈ వేడుకల్లో
మాజీ ఎంపీపీ సరిగొమ్మల పావని వెంకటేష్,
మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు,
కొత్తగా ఎన్నికైన సర్పంచ్లు మద్రి శ్రీనివాస్ రెడ్డి, చర్లపల్లి శ్రీనివాస్, చితం రాంబాబు,
అలాగే పలువురు వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, యువజన నాయకులు,
బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు విస్త ృతంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పాడి కౌశిక్ రెడ్డి ప్రజల మధ్య నుంచే ఎదిగిన నాయకుడని, సమస్యల పరిష్కారంలో ముందుండే ఎమ్మెల్యేగా గుర్తింపు పొందారని కొనియాడారు. హుజూరాబాద్ నియోజకవర్గ అభివ ృద్ధికి ఆయన చేస్తున్న క ృషి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిందన్నారు. రోడ్లు, తాగునీరు, సంక్షేమ పథకాలు, యువత ఉపాధి వంటి రంగాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీకి బలమైన స్థంభంగా నిలుస్తూ, పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం రాజకీయంగా, అభివ ృద్ధి పరంగా మరింత ముందుకు సాగుతోందని కార్యకర్తలు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు, అభివ ృద్ధి పనులతో ప్రజల ఆశలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.

మొత్తంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి 40వ జన్మదిన వేడుకలు భక్తి, ఐక్యత, ప్రజా అభిమానానికి ప్రతీకగా నిలిచి, ఇల్లంతకుంట చరిత్రలో మరపురాని రోజుగా మిగిలాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

# రైతుల ఆర్ధిక ప్రగతే లక్ష్యంగా

**– కిసాన్ గ్రామీణ మేళా. సుగుణాకర్ రావు**





**తెలుగు వెలుగు కరీంనగర్ డిసెంబర్ 21**

రైతులు, మహిళా సంఘాలు , గ్రామీణ ప్రజల ఆర్థిక ప్రగతిని కాంక్షిస్తూ కిసాన్ జాగరణ్ ఆధ్వర్యంలో కరీంనగర్ వేదికగా మరోసారి భారీ ఎత్తున కిసాన్ గ్రామీణ మేళాను నిర్వహిస్తున్నట్లు కిసాన్ జాగరణ్ అధ్యక్షులు పి. సుగుణాకర్ రావు తెలిపారు. ఈ బ ృహత్తర కార్యక్రమాన్ని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.

ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన ప్రదర్శనలకు తెలంగాణలోనే అత్యధిక సంఖ్యలో రైతులు హాజరైన రికార్డు ఉందని, ఈసారి అంతకు మించి వినూత్న కార్యక్రమాలతో మేళాను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ లేదా ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగే ప్రదర్శనలకు దూరప్రాంత రైతులు వెళ్లలేకపోతున్నారని, అందుకే రైతు చెంతకే సాంకేతికతను తీసుకురావాలనే ఉద్దేశంతో కరీంనగర్‌ను వేదికగా ఎంచుకున్నట్లు తెలిపారు.

మేళా విశేషాలు:

లాభదాయక ప్రత్యామ్నాయ పంటలు కేవలం వరి సాగుకే పరిమితం కాకుండా,పామాయిల్, పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం వంటి మార్గాల ద్వారా ఎకరాకు కనీసం లక్ష రూపాయల ఆదాయం ఎలా పొందాలనే అంశంపై రైతులకు దిశానిర్దేశం చేయనున్నారు.

నీరు నిలిచే పొలాల్లో మత్స్య సాగు.ఎస్.ఆర్.ఎస్.పి కెనాల్ పరివాహక ప్రాంతాల్లో నీరు నిలిచిపోయి వరి పంట దెబ్బతింటున్న పొలాల్లో,చేపలు మరియు రొయ్యల పెంపకం ద్వారా అధిక లాభాలు గడించే విధానాలను వివరిస్తారు.

ఎఫ్‌పిఓ ల బలోపేతం. చింతకుంట ఎఫ్‌పిఓ (శంకరయ్య గ ఆధ్వర్యంలో రూ. 2 కోట్ల టర్నోవర్), కోనరావుపేట ఎఫ్‌పిఓ (పురుషోత్తం రావు – తేనెటీగల ప్రాజెక్ట్), బోయినపల్లి ఎఫ్‌పిఓ (వేణుగోపాల్ రావు ) సాధిస్తున్న విజయాలను ఆదర్శంగా తీసుకుని ఇతర రైతులను చైతన్యపరచనున్నారు.

నూతన సాంకేతికత.యూరియా బుకింగ్ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ వినియోగం, తక్కువ శ్రమతో ఎక్కువ లాభాలు తెచ్చే తేనెటీగల పెంపకం, గీత కార్మికుల కోసం చెట్లు ఎక్కే ఆధునిక పరికరాలపై అవగాహన కల్పిస్తారు.

ఈ మేళాలో వ్యవసాయ శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులైన ప్రగతిశీల రైతులు పాల్గొని తమ అనుభవాలను పంచుకోనున్నారు. రైతులు, మహిళా సంఘాల సభ్యులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# జమ్మికుంట పట్టణంలో ప్రజల ఆశాకిరణం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు







**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 21**

హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశాకిరణంగా నిలుస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పట్టణ ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలు. కార్యక్రమం మొత్తం సౌహార్దభరితంగా, క్రమశిక్షణతో నిర్వహించబడింది.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, టిఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడారు.

వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ నియోజకవర్గ అభివ ృద్ధికి అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నతమైన పదవులు చేపట్టి రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.

నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలతో ఎమ్మెల్యే వారి కుటుంబం నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, సంపూర? ఆరోగ్యంతో, సుఖశాంతులతో ఉండాలని నేతలు ఆకాంక్షించారు.

అదేవిధంగా జమ్మికుంట పట్టణంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివ ృద్ధికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మరింత క ృషి చేయాలని, మౌలిక సదుపాయాల కల్పన, పట్టణ సుందరీకరణ, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, టిఆర్ఎస్ అర్బన్ పార్టీ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, సింగిల్ విండో చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు పాతకాల రమేష్, బోగం వెంకటేష్, జుగురు సదానందం, ములుగు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే బిఆర్ఎస్ నాయకులు పొనగంటి సందీప్, మహాలక్ష్మి, రవిందర్, ఏబీసీ ఆర్యన్, కౌశిక్, సంపత్ జానీ, శ్రీధర్, టిఆర్ఎస్ వార్డు అధ్యక్షులు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో హాజరైన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అభిమానులు ఈ వేడుకలను విజయవంతం చేసి, ఎమ్మెల్యే పై తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ద్రుఢత్వం

**– ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**

క్రీడలతో మానసిక ఉల్లాసం,శారీరక ద్రుఢత్వం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని రెడ్డి కాలనీలో శాంతినగర్ ప్యారిస్ క్రికెట్ లీగ్ 2025 క్రికెట్ పోటీలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మన ప్రాంతం అనేక మంది క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. ఎల్లపుడూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. రానున్న రోజుల్లో జిల్లా పరిధిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి వాలీబాల్, కబడ్డి పోటీలకు తన వంతు ప్రోత్సాహకం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కట్కూరి శ్రీనివాస్, నాగుల విషు? ప్రసాద్, తోట రాజు,కొక్కుల బాలక ృష?, ఎర్రం ఆగయ్య తదితరులున్నారు.

# అక్రమంగా కూల్చివేసిన కాంగ్రెస్ గుండాలపై చర్యలు తీసుకోవాలి...

**– బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి**



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 21:** రామగుండం పట్టణంలో అభివ ృద్ధి పేరుతో జరుగుతున్న అక్రమ కూల్చివేతలు ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నాయని, ఈ దౌర్జన్య పాలనకు తక్షణమే అడ్డుకట్ట వేయాలని రామగుండం బీజేపీ నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి డిమాండ్ చేశారు. అక్రమంగా కూల్చివేతలకు పాల్పడిన కాంగ్రెస్ గుండాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, బాధితులను బెదిరింపులకు గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. రామగుండంలో కూల్చివేతల సందర్భంగా బాధితులను భయపెట్టి, ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడిన ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని సంధ్యారాణి పేర్కొన్నారు. అసలు ఎవరి ఆదేశాలతో బాధితులకు ఫోన్‌లో మాట్లాడించారో, ఆ ఫోన్‌లో మాట్లాడిన అజ్ఞాత వ్యక్తి ఎవరో, కూల్చివేయమని చెప్పిన నాయకుడికి ఎవరు అధికారం ఇచ్చారో కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే బహిరంగంగా వెల్లడించాలని ఆమె సవాల్ విసిరారు. అధికార దుర్వినియోగంతో ప్రజల ఆస్తులను నాశనం చేస్తూ, ప్రశ్నించే గొంతులను అణిచివేసే ప్రయత్నాలు సాగుతున్నాయని ఆమె ఆరోపించారు. రామగుండంలో చేతకాని పాలన కొనసాగుతోందని, కూల్చివేతల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రౌడీయిజానికి పాల్పడుతున్నారని సంధ్యారాణి మండిపడ్డారు. నిబంధనలు, చట్టాలు పక్కనపెట్టి రాజకీయ అహంకారంతో కూల్చివేతలు చేపట్టడం ప్రజాస్వామ్య విరుద్ధమని ఆమె వ్యాఖ్యానించారు. బాధితులకు ముందస్తు నోటీసులు,ప్రత్యామ్నాయాలు లేకుండా కూల్చివేతలు చేయడం అమానుషమని అన్నారు. అక్రమంగా కూల్చివేతలకు గురైన సిరిశెట్టి మల్లేష్ కుటుంబానికి న్యాయం జరగాలని సంధ్యారాణి డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి బీజేపీ పార్టీ తరపున పూర్తిస్థాయి అండగా నిలుస్తామని, న్యాయం జరగకపోతే ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతామని ఆమె హెచ్చరించారు. ప్రజల హక్కుల కోసం బిజెపి పార్టీ తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. రామగుండంలో జరుగుతున్న కూల్చివేతల పరిణామాలను ప్రజలు గమనించాలని, దౌర్జన్య పాలనకు వ్యతిరేకంగా చైతన్యవంతం కావాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. అక్రమ విధానాలను అడ్డుకుని చట్టబద్ధ పాలనను నిలబెట్టేందుకు ప్రజలు ఒక్కటై నిలవాలని ఆమె కోరారు. ప్రజల ఆస్తులు, జీవనాధారాలను కాపాడే వరకూ బీజేపీ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## ప్రభాకర్రావును విచారించనున్న సజ్జనార్



ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్రావును హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్వయంగా ప్రశ్నించనున్నట్లు తెలిసింది. రేపు సిట్ కార్యాలయానికి వెళ్లి విచారించనున్నట్లు సమాచారం. కేసులో ఇప్పటి వరకు నిందితులను ఏసీపీ, డీసీపీ, జాయింట్ సీపీ స్థాయి అధికారులు మాత్రమే విచారించారు. కమిషనర్ స్థాయిలో స్వయంగా నిందితుడిని విచారించటం ఇదే తొలిసారి. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది.ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు ప్రభాకర్రావును హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్వయంగా ప్రశ్నించనున్నట్లు తెలిసింది. రేపు సిట్ కార్యాలయానికి వెళ్లి విచారించనున్నట్లు సమాచారం. కేసులో ఇప్పటి వరకు నిందితులను ఏసీపీ, డీసీపీ, జాయింట్ సీపీ స్థాయి అధికారులు మాత్రమే విచారించారు. కమిషనర్ స్థాయిలో స్వయంగా నిందితుడిని విచారించటం ఇదే తొలిసారి. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణ జరపనున్నట్లు తెలుస్తోంది.

# రాజీతోనే సత్వర న్యాయం

**– సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్**




**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ** రాజీతోనే కక్షి దారులకు సత్వర న్యాయం జరుగుతుందని వేములవాడ సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్ అన్నారు. ఆదివారం జాతీయ లోక్ అదాలత్ లో భాగంగా వేములవాడ కోర్టులో రాజి కుదుర్చుకున్న కేసులను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టుల చుట్టు తిరిగి సమయాన్ని వ ృధా చేయకుండా, ఇబ్బంది పడకుండా రాజీయే రాజమార్గమని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ జూనియర్ సివిల్ కోర్టు ఏపీపీలు అవధూత రజనీకాంత్, పెద్ది విక్రాంత్, లోక్ అదాలత్ మెంబర్స్ నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్ పొత్తూరు అనిల్ కుమార్, నక్క దివాకర్, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# యూరియా యాప్ బుకింగ్ రైతాంగంపై మరో దాడి

- స్మార్ట్ ఫోన్ లేని రైతులు ఏం చేయాలి..?
- యాప్ విధానం తక్షణమే రద్దు చేయాలి
- సొసైటీలు - డీలర్ల ద్వారానే యూరియా సరఫరా చేయాలి
- లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు
- తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము



**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట, డిసెంబర్ 20 :**
రబీ సీజన్ కీలక దశలో ఉన్న సమయంలో డిసెంబర్ 20వ తేదీ నుంచి యూరియా సరఫరాను స్మార్ట్ ఫోన్ యాప్ ద్వారా బుకింగ్ చేసిన రైతులకు మాత్రమే అందించాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర?యం రైతాంగానికి తీవ్ర అన్యాయమని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము మండిపడ్డారు. ఈ రైతు వ్యతిరేక విధానాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆదివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో మాట్లాడిన రాము, యూరియా బుకింగ్ యాప్ విధానం రైతులకు ఉపయోగపడడం కంటే మరిన్ని సమస్యలను స ృష్టిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ అనేక మంది రైతులకు స్మార్ట్ ఫోన్లు లేవని, ఉన్నా వాటిని ఉపయోగించే సాంకేతిక అవగాహన లేకపోవడం వల్ల యాప్ విధానం రైతులను పూర్తిగా విస్మరించినట్టేనని విమర్శించారు.

పంటలకు అత్యవసరంగా యూరియా అవసరమైన సమయంలో రైతులు యాప్ ద్వారా బుకింగ్ చేస్తే, వారం నుంచి పది రోజుల తర్వాత మాత్రమే సరఫరా జరిగే పరిస్థితి ఏర్పడుతుందని, ఆ లోపు పంటలు ఎండిపోవడం, దిగుబడులు తగ్గడం వంటి ప్రమాదాలు పొంచి ఉన్నాయని అన్నారు. రైతు జీవితాన్ని అర్థం చేసుకోకుండా కార్యాలయాల్లో కూర్చుని తీసుకునే నిర?యాలకు ఇదే నిదర్శనమని తీవ్రంగా దుయ్యబట్టారు.

గతంలో అమలులో ఉన్న విధంగా వ్యవసాయ సహకార సంఘాలు (సొసైటీలు), ఎరువుల డీలర్ల ద్వారా వెంటనే యూరియా సరఫరా జరిగేదని గుర్తు చేశారు. ఆ పద్ధతినే కొనసాగిస్తే రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. రైతు ప్రభుత్వమని చెప్పుకునే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యాప్ పేరుతో రైతాంగాన్ని మోసం చేస్తున్నాయని ఆరోపించారు.

యూరియా బుకింగ్ యాప్‌ను వెంటనే రద్దు చేసి, పాత పద్ధతిలో సొసైటీలు మరియు డీలర్ల ద్వారా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు చేపడతామని చెల్పూరి రాము హెచ్చరించారు.

## మానేరుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.203కోట్ల నిధులు మంజూరు



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 21**
మంథని మండలం ఆరెంద గ్రామ శివారులోని మానేరుపై హైలెవల్ వంతెన నిర్మాణానికి రూ.203కోట్ల నిధులు మంజూరీ చేయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటానికి కాంగ్రెస్‌నేతలు పాలాభిషేకం చేశారు. ఆరెందతో పాటు వెంకటాపూర్, మల్లారం గ్రామాల్లో సైతం మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు.

# గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం



**తెలుగు వెలుగు ప్రతినిధి మంథని డిసెంబర్ 21**
మంథని: తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష (టీజీ సెట్)- 2026 ద్వారా 2026-2027 వచ్చే విద్యా సంవత్సరానికి గాను 5 వ తరగతి నుండి 9వ తరగతి చదువుకునే విద్యార్థులు దరఖాస్తులు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నట్లుగా పెద్దపెల్లి జిల్లా సాంఘిక సంక్షేమ గురుకులాల సంస్థ సమన్వయ అధికారి వుటూరి శ్రీనాథ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనవరి 21 వరకు దరఖాస్తులు తీసుకుంటామని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు అర్హత పరీక్ష ఫిబ్రవరి 22న ఉంటుందని ఆయన వివరించారు. అర్హత గల విద్యార్థులు గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని ఆయన సూచించారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు 5వ తరగతికి దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ పరీక్ష ద్వారా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్ ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన పరిగణలోకి తీసుకుంటామన్నారు. రుక్మాపూర్ సైనిక్ స్కూల్, మల్కాజ్గిరి ఫైన్ ఆర్ట్ స్కూల్ లో రాష్ట్రస్థాయి మెరిట్ ఆధారంగా పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దగ్గర్లోని మీసేవ, ఇంటర్ నెట్ కేంద్రాలను సంప్రదించవలసిందిగా ఆయన సూచించారు. ఒక విద్యార్థి ఒక ఫోన్ నెంబర్ మీద మాత్రమే దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుందని ఆయన గుర్తు చేశారు. దరఖాస్తు చేసుకునే సమయంలో అభ్యర్థి ఫోటో, సంతకం, అభ్యర్థి కుల, ఆదాయ, జనన ధ్రువీకరణ పత్రాలు, గత సంవత్సరం స్టడీ సర్టిఫికెట్, దరఖాస్తు రుసుం 100 రూపాయలుగా ఉంటుందని ఆయన వివరించారు.

# ధ్యానంతోనే ప్రశాంతత

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 21:**




ధ్యానంతోనే ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చని యోగా గురువు పులకంటి సుజాత అన్నారు. శివ సాయి మల్టీ ప్రొడ్యూసర్ ఎండి ఆదేశాల మేరకు గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఖని శాఖ శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ సంస్థ డైరెక్టర్ నాగుల కమల అధ్యక్షతన ధ్యానంపై అవగాహన కలిగించారు. మహిళలకు ధ్యాన శిక్షణ తరగతులతో ఎంతో ప్రయోజనం జరుగుతుందని, నిత్య ధ్యాన సాధనతో మహిళలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నివారించవచ్చు అన్నారు. ఇందులో షేర్ హోల్డర్ నాగుల శ్రీధర్, సీనియర్స్ దొంత కనక లక్ష్మి, నాగుల సాయి ప్రియ, గుండేటి సరిత, పెనుగొండ స్వాతి, అనిశెట్టి స్వప్న, ఆఫీస్ స్టాఫ్ బోయిన శ్రీలత కొంకటి సంధ్య, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్పంచులకు సవాల్ గా మారనున్న గ్రామ సమస్యలు..







-రెండేండ్లుగా పంచాయతీలకు నిలిచిన నిధులు
-ఎన్నికల్లో సమస్యల పరిష్కారానికి అభ్యర్థుల హామీలు
-నేడే కొలువుదీరనున్న గ్రామ పాలకవర్గాలు
-ముస్తాబవుతున్న గ్రామపంచాయతీ భవనాలు

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
ఇటీవల మూడు విడతల్లో జరిగిన గ్రామ పంచాయతీల ఎన్నికల్లో సర్పంచ్ పదవికి పోటీ చేసిన అభ్యర్థులు గ్రామ సమస్యల పరిష్కారాల కోసం ఫోటో పోటీగా హామీలు గుప్పించారు. కానీ గత రెండేళ్లుగా గ్రామపంచాయతీలకు నిలిచిపోయిన నిధులతో గ్రామాలలో ఎన్నో సమస్యలు తిష్ట వేశాయి. ఆ సమస్యలను పరిష్కరించేందుకు నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచులకు సవాలుగా మారనున్నాయి. సంగారెడ్డి జిల్లాలో సగానికి పైగా స్థానాల్లో ఫస్ట్ టైం సర్పంచులే అందులో
సగం మహిళా సర్పంచ్ లు ఉండడంతో సమస్యలను ఏ విధంగా అధిగమిస్తారోనని పలువురు వక్తలలో చర్చనీయాంశంగా మారింది.
సోమవారం పదవి బాధ్యతల ప్రమాణ స్వీకారోత్సవాలకు ఆయా గ్రామాలలో గ్రామపంచాయతీ భవనాలు ముస్తాబు అవుతున్నాయి. ఇక పదవి బాధ్యతలను చేపట్టనున్న కొత్త సర్పంచుల పాలన ఎలా ఉండబోతుందో చూడాల్సిందే.

## అప్పుల బాధతో భార్యకు, బిడ్డకు విషం ఇచ్చి తాను కూడా విషం తాగి ఆత్మహత్య చేసుకున్న భర్త



సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం దాచారం గ్రామంలో విషాద ఘటన భర్త శ్రీహర్ష, భార్య రుక్మిణి మృతి.. కూతురి పరిస్థితి విషమం.. కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స వ్యాపారంలో నష్టం రావడంతో అప్పుల పాలు అయ్యానని.. నమ్మిన స్నేహితులు, బంధువులు వేధించారని లేఖ రాసిన శ్రీహర్ష తన మృతికి నలుగురు వ్యక్తులు కారణమని వారిపై చర్య తీసుకోవాలని పోలీసులను అభ్యర్థిస్తు లేఖ తనను, తన భార్య, బిడ్డను ఒకే పాడె పై ఉంచి దహనం చేయాలని లేఖలో పేర్కొన్న శ్రీహర్ష కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

## నిర్మాత మండలి జిల్లా అధ్యక్షులుగా కొమ్మ కుమార్ యాదవ్



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని డిసెంబర్ 21:** తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలో నిర్వహించిన సమావేశంలో పెద్దపెల్లి జిల్లా శాఖ అధ్యక్షులుగా కొమ్మ కుమార్ యాదవ్ ని ఏకగ్రీవంగా నియమించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొమ్మ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్న నిర్మాతలందరినీ ఒక్కతాటిపైకి తీసుకువచ్చి కళాకారులలో ఐక్యతను పెంపొందిస్తామని తెలిపారు. అలాగే సమాజానికి మేలు చేసే సందేశాత్మక షార్ట్ ఫిలింలు నిర్మించి, జిల్లాలోని ప్రతిభావంతమైన కళాకారులకు సినిమాల్లో అవకాశాలు కల్పించే విధంగా క ృషి చేస్తామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మడి అశోక్ కుమార్, ఉపాధ్యక్షులు కలర్ సత్తన్న, ప్రధాన కార్యదర్శి కనవేణి శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనపర్తి శ్రీనివాస్, ట్రెజరర్ కాంతాల చిరంజీవి రెడ్డి, కుమారస్వామి, గోవర్ధన్, వేముల అశోక్, చెలిమిల అంజన్న, గొట్టే మహేష్, మేకల శ్రీకాంత్, సంపత్ ఊదరి, బడికల గణేష్ తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలిచిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు నేడుప్రమాణ స్వీకారం

- బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ అభ్యర్థుల పరిపాలన ...!!!
- తుది వరకు బిఆర్ఎస్ పార్టీలో నేఉంటారా..???
- స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థులు గా గెలిచిన వారు అధికార పార్టీలోకి చేరేనా..???
- వెల్దుర్తి మండల కేంద్ర వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలలో
- ప్రమాణస్వీకారం చేయించుకున్న సంబంధితఅధికారులు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి డిసెంబర్ 21**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం కేంద్రంలోని నెల 17వ తేదీ నా జరిగిన స్థానిక సంస్థ సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్ వార్డుఅభ్యర్థులకు నేడు వారికి సంబంధించిన గ్రామ పంచాయతీలలో ప్రమాణ స్వీకారం చేయనున్న గెలుపొందిన అభ్యర్థులు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మూడవసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయాయంలో రెండు



సంవత్సరాల అనంతరంస్థానిక సంస్థ ఎన్నికల లో మెదక్ జిల్లా వెల్దుర్తి మండలంలోని 23 గ్రామపంచాయతీ ఉండగా అందులో బి.ఆర్.ఎస్ పార్టీకి 9 సర్పంచ్ అభ్యర్థులుగా కాంగ్రెస్ పార్టీకి ఆరు సర్పంచ్ స్థానాలు స్వతంత్ర అభ్యర్థుల గానిలబడిన 6 మంది సర్పంచులు బిజెపి పార్టీ తరపున నిలబడిన అభ్యర్థులు ఇద్దరు గెలుపొందారు రాజకీయ చరిత్రలోనే బిజెపి అభ్యర్థులు వెల్దుర్తి మండల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా ఇప్పటివరకు గెలువలేరని కేంద్ర ప్రభుత్వ లో భారత ప్రధాని మోడీ చేస్తున్నటువంటి అభివ ృద్ధి పనులను చూసే యశ్వంతరావు పేట లో మల్లేష్ గౌడ్ వెల్దుర్తి మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థి ఆదర్శ్ లో బిజెపి జెండాను ఎగరవేశారు రాష్ట్ర ప్రభుత్వంలో అధికారంలోఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీకి వెల్దుర్తి మండల ఓటర్లు కాంగ్రెస్ పార్టీ కి సరైన పోటీ తత్వం ఇవ్వలేరని స్వతంత్ర అభ్యర్థులుఆరుగురు గెలిచారు గెలిచిన అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులు అధికార పార్టీ అభ్యర్థులు కాబట్టి అదే పార్టీలో ఉంటారు మిగతా బిజెపి స్వతంత్ర అభ్యర్థులు ఎటువైపు దారి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరేనా రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి ఉంటేనే ఆ పార్టీలో చేరిక అయితేనే గ్రామ అభివ ృద్ధి చెందుతుందని గ్రామ అభివ ృద్ధి చేయాలి అంటే గ్రామ ప్రజలు ఎన్నుకున్నటువంటి ప్రథమ పౌరుడు సర్పంచ్ అభ్యర్థిని అభ్యర్థికి అనుకూలంగా ఉన్న పార్టీ అధికారంలో ఉంటే గ్రామ అభివ ృద్ధిచెందుతుందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు బిజెపి పార్టీ నుండి గెలిచిన అభ్యర్థులు కేంద్ర ప్రభుత్వం మాది అని గ్రామాలను అభివ ృద్ధి చేసుకుంటామని వారు బీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థుల గ్రామాలు ఎలా అభివ ృద్ధి చెందుతాయో వేచి చూడాలి గ్రామం అభివ ృద్ధి చెందాలి అంటే అధికార పార్టీలోకి చేరుతారా అని అనుమానాలు పలువురు వ్యక్తం చేస్తున్నారు స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని మరికొందరు అనుకుంటున్నారు గత మూడు రోజుల క్రితమే ఎలకపల్లి గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన అభ్యర్థి మొట్టమొదటి గాని అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ లోచేరడం జరిగిందని వెల్దుర్తి మండల వ్యాప్తంగా 23 గ్రామ పంచాయతీలు ఉండగా సర్పంచ్ అభ్యర్థులు అతి తక్కువ అధికార పార్టీ నాయకులకు రావడంతో ముక్కున వేలు వేసుకుంటున్నారు ఏ పార్టీ అయితేనే గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు అధికార లో ఉన్న కాంగ్రెస్ పార్టీ లో చేరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుకుంటున్నారు ఏది ఏమైనా నేడు గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారి ఆలోచనలు ఎలా ఉంటాయో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన సర్పంచ్ అభ్యర్థులపరిస్థితి ఎలా ఉంటుందో స్వతంత్రంగా గెలిచిన సర్పంచ్అభ్యర్థులు వారి ఇష్టానుపూరంగానే ప్రభుత్వ పరిపాలనలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీలోనే చేరే ఆలోచనలు అత్యధికంగా అగుపడుతున్నాయని పలు గ్రామపంచాయతీ ప్రజలు తెలియజేస్తున్నారు

## కాంగ్రెస్ లో చేరిన రామకృష్ణాపూర్ సర్పంచ్..

- తాజా చేరికతో 44 కి పెరిగిన సర్పంచుల సంఖ్య...
- గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..



ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటగా,తాజాగా వీణవంక మండల పరిధిలోని రామకృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ దూడపాక శ్రీవేణి-రాజు,చేరికతో మరింత బలపడింది.ఈ మేరకు ఆదివారం నాడు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ప్రణవ్.గడిచిన రెండు సంవత్సరాలుగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో ఏ ఎన్నిక వచ్చినా ప్రజలు కాంగ్రెస్ పార్టీని నిండు మనస్సుతో ఆశీర్వదిస్తున్నారని,ప్రజా సమస్యలపై చిత్తశుద్ధి ఉందని,గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పరిష్కారం చూపిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మాచనపల్లిలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్, డిసెంబర్ 21**

హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల ఆశాకిరణంగా నిలుస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జన్మదిన వేడుకలను మాచనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్లపల్లి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో ఉత్సాహభరితంగా జరిగింది. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామంలోని పిల్లలకు, గ్రామ ప్రజలకు స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పర్లపల్లి రమేష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే




పాడి కౌశిక్ రెడ్డి భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని, నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో పాటు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీవెనలతో వారు మరియు వారి కుటుంబం నిండు నూరేళ్లు అష్టైశ్వర్యాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.
అదేవిధంగా మాచనపల్లి గ్రామ ప్రజల అవసరాల ద ృష్ట్యా బిఆర్ఎస్ పార్టీ నాయకుల కోరిక మేరకు గ్రామంలో అభివ ృద్ధి పనులు చేపట్టి, స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ని కోరారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పోల్సాని రాజేశ్వరరావు, మాజీ సర్పంచ్ కణవేన రాజమల్లు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బోలవేనా ఎర్రయ్య, సీనియర్ నాయకులు బొజ్జం తిరుపతిరెడ్డి, వేల్పుల శ్రీకాంత్, నాగరాజు, సత్యనారాయణ, మత్రిపల్లి రాజన్న, ఈర్ల రవి, నాగులపల్లి రమేష్, కాశవోజ్జల గోపాల్, నాగులపల్లి తిరుపతి, బొజ్జం రవీందర్ రెడ్డి, ఈర్ల సతీష్, సముద్రాల సంపత్, అఖిల్, ప్రవీణ్, ఐలయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.
సుమారు వందమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అభిమానులు ఈ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజలకు సులభమైన, వేగవంతమైన న్యాయం అందించడమే లోక్ అదాలత్ ఉద్దేశం

-సంగారెడ్డి జిల్లా సెషన్స్ మొదటి అదనపు న్యాయమూర్తి కె.జయంతి
-జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**
ప్రజలకు సులభమైన, వేగవంతమైన న్యాయం అందించడమే జాతీయ లోక్ అదాలత్ ఉద్దేశాలని -సంగారెడ్డి జిల్లా సెషన్స్ మొదటి అదనపు న్యాయమూర్తి కె.జయంతి అన్నారు. సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డిఎల్ ఎస్ఎ), సంగారెడ్డి వారి ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ మార్గదర్శకాల మేరకు ఆదివారం సంగారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి తెలిపారు. ఈ జాతీయ లోక్



అదాలత్‌కు ముఖ్య అతిథిగా మొదటి అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి కె.జయంతి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించడం, పరస్పర అంగీకారంతో స్నేహపూర్వకంగా వివాద పరిష్కారం చేయించడం ద్వారా ఖర్చు, సమయాన్ని ఆదా చేయవచ్చు అని అన్నారు. లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి ఎలాంటి కోర్టు ఫీజు ఉండదని, పెండింగ్ కేసులు పరిష్కారమైతే చెల్లించిన కోర్టు ఫీజు తిరిగి చెల్లించబడుతుందన్నారు.
రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరు వర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చు అని వివరించారు. క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలన్నారు. ఈ లోక్ అదాలత్ లో పరిష్కరించబడిన కేసుల వివరాలు ఇలా ఉన్నాయి.
పరిష్కరించబడిన కేసులు:
1.క్రిమినల్ కాంపౌండేల్ కేసులు - 3635
2.సివిల్ కేసులు - 39
3.మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు - 19,Rs.1,31,20000/-
%4.బ్యాంకు రికవరి కేసులు - 534
5.సైబర్ క్రైమ్ కేసులు -21
మొత్తం కేసులు -4248
కే.జయంతి, జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి సంగారెడ్డి
డివిఆర్ తేజో కార్తీక్ ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి
బి.సౌజన్య, జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.అనిత, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి, సంగారెడ్డి
కె.ధనలక్ష్మి, అదనపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్, సంగారెడ్డి
టి. దుర్గారాణి, ప్రత్యేక మొబైల్ కోర్టు న్యాయమూర్తి, సంగారెడ్డి
కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు, పోలీసులు, బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాల పరిష్కారం

**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
జోగిపేటలోని మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో 21-12-2025 (ఆదివారం) నాడు జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు ఈ జాతీయ లోక్ అదాలత్‌కు జొగిపేట జూనియర్ సివిల్ జడ్జి-కమ్-చైర్మన్, మహమ్మద్ అసదుల్లా షరీఫ్ మండల న్యాయ సేవా సమితి, అధ్యక్షత




వహించారు.అలాగే పబ్లిక్ ప్రాసిక్యూటర్ స్వాతి గౌడ్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రారెడ్డి,షానవాజ్ అలీ, సక్రియంగా పాల్గొని 250 కేసుల పరిష్కారం జరుపబడింది.జాతీయ లోక్ అదాలత్ ద్వారా వివాదాలను స్నేహపూర్వకంగా, తక్కువ సమయంలో, ఖర్చు లేకుండా పరిష్కరించుకోవచ్చని చైర్మన్ ప్రజలకు వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం ప్రజల నుండి మంచి స్పందనను పొందింది.

## సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

రాష్ట్ర వ్యాప్తంగా నేటి వరకు 28లక్షల34 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సంక్రాంతి కల్లా 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లాలోని తోట్లవల్లూరు మండలంలో మంత్రి నాదెండ్ల మనోహర్ శనివారం పర్యటించారు. పామర్రు ఎమ్మెల్యే కుమార్ రాజాతో కలిసి తోట్లవల్లూరు గ్రామంలోని రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోత కోసి కుప్ప నూర్పుడి చేస్తున్న రైతులు.... కల్లాల్లో ధాన్యం ఆరబోసిన రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతు సమస్యలను తెలుసుకునేందుకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నామని తెలిపారు. రైతుకు మేలు జరగాలని కూటమి ప్రభుత్వం అనేక సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దుకుంటామని.. అవి పునరావృత్తం కాకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఎప్పటికప్పుడు రైతాంగ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నామన్నారు. రికార్డు స్థాయిలో కృష్ణా జిల్లాలో మొట్టమొదటిసారి 11 ట్రైన్లు పెట్టి ధాన్యం ఇతర జిల్లాలకు తరలించారని తెలిపారు. జిల్లాలో మిల్లుల సామర్థ్యం తక్కువగా ఉండడంతో రాష్ట్రంలో 106 మిల్లుల నిర్వాహకులు కృష్ణాజిల్లాలో ధాన్యం కొనుగోలు చేసేలా వేసులుబాటు కల్పించామని చెప్పారు. భారీ ఎత్తున జరిగిన ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని రైతాంగాన్ని వివరించాలని ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ధాన్యం రైతులు ప్రభుత్వానికి అమ్మితే కనీస మద్దతు ధర తప్పక అందుతుందని స్పష్టం చేశారు.

## "వాట్సాప్ యూజర్లకు సజ్జనార్ వార్నింగ్ – 'ఘోస్ట్ పేయిరింగ్' స్కామ్‌కు జాగ్రత్త!"

హైదరాబాద్ నగర ప్రజలకు, ప్రత్యేకంగా వాట్సాప్ వినియోగదారులకు వరుసగా సైబర్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సజ్జనార్ కీలక హెచ్చరిక జారీ చేశారు.
వాట్సాప్‌లో Hey… మీ ఫోటో చూశారా?" అంటూ ఏదైనా సందేశం వస్తే అది ఎవరినుంచి వచ్చినా సరే ఏ పరిస్థితుల్లోనూ క్లిక్ చేయొద్దని ఆయన స్పష్టం చేశారు.
సాధారణంగా మనకు తెలిసిన వారి పేరు, DP కనిపిస్తే నమ్మేసే మనస్తత్వాన్ని దొంగలు




ఉపయోగించుకుంటున్నారని తెలిపారు.
ఈ తరహా లింకులు "ఘోస్ట్ పేయిరింగ్" స్కామ్ భాగమని సజ్జనార్ వివరించారు.
లింక్‌ను ఓపెన్ చేస్తే నకిలీ WhatsApp Web లాగిన్ పేజీ తెరుచుకుంటుంది. అక్కడ వివరాలు ఎంటర్ చేస్తే అకౌంట్ హ్యాకర్ల చేతుల్లో పడిపోతుంది. తర్వాత ఆ హ్యాకర్లు యూజర్ పేరుతో ఇతరులకు మెసేజ్‌లు పంపిస్తూ డబ్బు దోచుకునే మోసాలకు పాల్పడతారు.సజ్జనార్ కీలక సూచనలు: తెలియని లేదా సందేహాస్పద లింకులు ఎప్పుడూ క్లిక్ చేయవద్దు తెలిసిన వారినుంచి వచ్చినా కూడా ముందుగా కాల్ లేదా వెరిఫికేషన్ చేసుకోవాలి ఏదైనా అనుమానం ఉంటే వెంటనే సైబర్ క్రైమ్‌కు సమాచారమివ్వాలి స్మార్ట్‌ఫోన్ వాడకం పెరిగినకొద్దీ ఇలాంటి మోసాలు మరింత చాకచక్యంగా జరుగుతున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు.డిజిటల్ భద్రత ఇప్పుడు వ్యక్తిగత భద్రతంతే కీలకమయింది చిన్న అజాగ్రత్త పెద్ద నష్టానికి దారి తీస్తుందని సజ్జనార్ హెచ్చరికలు గుర్తు చేస్తున్నాయి.

# గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తాం

●ఇక రాజకీయాలు వద్దు..
కలసికట్టుగా పని చేద్దాం..
●నూతన సర్పంచ్ కరివేద చంద్రారెడ్డి
●నేడు ప్రమాణ స్వీకారం

తెలుగు వెలుగు, న్యూస్ కోహెడ డిసెంబర్ 21:

గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కరివేద చంద్రా రెడ్డి వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ధర్మసాగర పల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన కరివేద చంద్రారెడ్డి డిసెంబర్ 22 సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల వరకు రాజకీయాలు ఉంటాయని ఆ తర్వాత అందరిని కలుపుకొని, వార్డు సభ్యుల సహకారముతో గ్రామాభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కెల్లా తమ గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. గత ఐదు సంవత్సరముల క్రితం గ్రామపంచాయతీగా ఆవిర్భవించిన తమ గ్రామం పూర్తిగా అభివృద్ధి చెందాల్సి ఉందని అన్నారు. గ్రామ



పంచాయితీ నూతన భవనం నిర్మాణముకు గాను మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో నిధుల సమకూర్చి ఏడాదిలోగా పూర్తయ్యేట్లుగా కృషి చేయనున్నట్లు వెల్లడించారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను తలపెట్టనున్నట్లు చెప్పారు. పలు వీధుల్లో సిమెంటు రోడ్లు కావాల్సి ఉందని అలాగే డ్రైనేజీ సౌకర్యం మెర్గు పర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామంలో మంచినీటి సదుపాయం మరింతగా ఆధునికరించి అందుబాటులోకి తేవాల్సి ఉందని చెప్పారు. త్రాగునీటి కోసం కోహెడకు వెళ్లాల్సిన దుస్థితి వల్ల తమ గ్రామంలో ప్యూరిఫైడ్ నీటి సదుపాయం కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఇక్కడి గ్రామ ప్రజలు కోహెడకు వెళ్లి రేషన్ సరుకులు తీసుకోవాల్సి ఉందని అందువల్ల తమ గ్రామంలోని రేషన్ షాప్ ఏర్పాటు చేసేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ను ప్రత్యేకంగా కోరామని వివరించారు. గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం, వేప మైసమ్మ దేవాలయం, పెద్దమ్మ తల్లి దేవాలయం లు నిర్మాణ దశలో ఉన్నాయని వాటికి పూర్తిగా సహకారమందించి, నిర్మాణంలో ముందుంటామని వెల్లడించారు. రాష్ట్ర బలహీన వర్గాల సంక్షేమ శాఖ, రవాణా శాఖ మాత్యులు, స్థానిక శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ సహకారంతో నిధులను సమకూర్చికోనేందుకు ప్రయత్నించి గ్రామాభివృద్ధికి పాటు పడతానని వెల్లడించారు. గ్రామంలో రైతులు ధాన్యం ఆరపోసుకోవడానికి స్థలం అనుకూలంగా లేదని దానిని చదను చేయించాల్సి ఉందని అన్నారు. తనకు గ్రామ సర్పంచగా బాధ్యతలు అప్పగించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. తనకు కుటుంబపరమైన బాధ్యతలు ఎక్కువగా ఏమీ లేవని, కేవలం గ్రామాభివృద్ధి, గ్రామ సేవా పరమావధిగా పనిచేస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో పోటీ చేసిన సమయంలో వెన్నంటి సహకరించిన కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు ,పార్టీ కార్యకర్తలు బంధుమిత్రులకు,అలాగే తనను గెలిపించిన గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.తమ గ్రామంలో రాజకీయ కక్షలు ఉండమని, అయితే ప్రజలను ఇబ్బందిపరిచే చర్యలకు పాల్పడిన ఎవరినైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు.

# గ్రామాభివృదే ధ్యేయంగా పనిచేస్తాం

●ఇక రాజకీయాలు వద్దు..
కలసికట్టుగా పని చేద్దాం..
●నూతన సర్పంచ్ మేకల స్వర్ణలత-సురేందర్ రెడ్డి
●నేడు ప్రమాణ స్వీకారం

తెలుగు వెలుగు, న్యూస్ కోహెడ డిసెంబర్ 21:

గ్రామాభివృద్ధి ద్యేయంగా పనిచేస్తామని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ మేకల స్వర్ణలత సురేందర్ రెడ్డిలు వెల్లడించారు. సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన మేకల స్వర్ణలత సురేందర్ రెడ్డి డిసెంబర్ 22 సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎన్నికల వరకు రాజకీయాలు ఉంటాయని ఆ తర్వాత అందరిని కలుపుకొని, వార్డు సభ్యుల సహకారముతో గ్రామాభివృద్ధికి పాటుపడతామని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల్లో కెల్లా తమ గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి



పనులను తలపెట్టనున్నట్లు చెప్పారు. పలు వీధుల్లో సిమెంటు రోడ్లు కావాల్సి ఉందని అలాగే డ్రైనేజీ సౌకర్యం మెర్గు పర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామంలో మంచినీటి సదుపాయం మరింతగా ఆధునికరించి అందుబాటులోకి తేవాల్సి ఉందని చెప్పారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో కేంద్రము నుండి నిధులను సమకూర్చికోనేందుకు ప్రయత్నించి గ్రామాభివృద్ధికి పాటు పడతానని వెల్లడించారు. ఆదివారం కరీంనగర్ లో కేంద్రమంత్రి బండి సంజయిని కలిసి ఆశీర్వాదము తీసుకున్నట్లు వెల్లడించారు. ఈమేరకు తమను సన్మానించి ,గ్రామాభివృద్ధికి పాటుపడాలని సూచించినట్లు వెల్లడించారు. గ్రామాభివృద్ధికి తాను పూర్తిగా సహకరిస్తానని, హామీ ఇచ్చినట్లు సర్పంచ్ మేకల స్వర్ణలత సురేందర్ రెడ్డి వెల్లడించారు.

గ్రామంలోని పోచమ్మ గుడి ముందు భక్తుల సౌకర్యార్థము రేకుల షెడ్డు తన సొంత ఖర్చులతో నిర్మించనున్నట్లు వారు వెల్లడించారు. అలాగే



గ్రామంలోని చెరువు సమీపంలో పార్కు ఏర్పాటు నిర్మాణంకు కృషి చేయనున్నట్లు వెల్లడించారు. గతంలో సర్పంచిగా తమ కుటుంబానికి చెందిన మేకల చంద్రశేఖర్ రెడ్డి సమర్థవంతంగా పనిచేసి, గ్రామస్తుల ఆధారాభిమానాన్ని చూరగొన్నారని, అదే క్రమములో తిరిగి తమకు అధికారం అప్పగించడం ప్రజల మీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాభివృద్ధికి పాటు పడతామని తెలిపారు. సేవా నిరతి తో గ్రామాభివృద్ధికి పాల్పడనున్నట్లు స్పష్టం చేశారు.అలాగే తమను గెలిపించిన గ్రామ ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.తమ గ్రామంలో రాజకీయ కక్షలు ఉండమని, అయితే ప్రజలను ఇబ్బందిపరిచే చర్యలకు పాల్పడిన ఎవరినైనా ఉపేక్షించమని స్పష్టం చేశారు.

# తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయండి ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు గారికి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం విజ్ఞప్తి.

తెలుగు వెలుగు, న్యూస్ డిసెంబర్ 21
బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.

తెలంగాణ రాష్ట్రంలో బ్రాహ్మణ సంక్షేమం వీరి అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వఝుల. రవికుమార్ తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబుకు విజ్ఞప్తి చేశారు. మిగతా సమాజలకు కార్పొరేషన్లు ఉన్నట్లుగానే బ్రాహ్మణులకు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం బడ్జెట్ ద్వారా నిధులు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వానికి బ్రాహ్మణ సమాజం విజ్ఞప్తి చేస్తోందని రవికుమార్



తెలిపారు. బ్రాహ్మణ సమాజానికి సంక్షేమం కొరకు కేటాయించే నిధులు అధిక సంఖ్యలో బ్రాహ్మణులకు అందే విధంగా పథకాలు రూపొందించాలని, ముఖ్యంగా పురోహితులు, స్వల్ప ఆదాయాలతో చిన్న దేవాలయాలలో తక్కువ ఆదాయంతో పనిచేస్తున్న అర్చకులు, వంట బ్రాహ్మణులు ప్రైవేట్ విద్యా సంస్థలలో
తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఇతర బోధనేతర సిబ్బంది మొదలగు వారికి ఉపయోగ పడేలా
కార్పొరేషన్ నుండి తగువిధంగాపథకాలు రూపొందించాలని రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు గారికి బ్రాహ్మణ సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు రామావజల రవికుమార్, కార్యదర్శి రామాచార్యులు తెలిపారు. అలాగే ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో బ్రాహ్మణులకు తగుప్రాధాన్యం కల్పించాలని వారు కోరారు.

# మల్కాజిగిరి అనేది సర్వమతాల సమ్మేళనంతో 'మినీ ఇండియా'గా ప్రసిద్ధి చెందిందంటున మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్

మల్కాజిగిరి తెలుగు వెలుగు,
డిసెంబర్ 21

మల్కాజిగిరిలోని జైన్ అపార్ట్మెంట్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి అనేది సర్వమతాల సమ్మేళనంతో 'మినీ ఇండియా'గా ప్రసిద్ధి చెందిందని అన్నారు. కులాలు, మతాలు ఇంటి లోపలే ఉండాలని, ఇంటి బయటకు వచ్చినప్పుడు మనమంతా భారతీయులమనే భావనతో ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు.
యేసు క్రీస్తు జన్మ నుంచే త్యాగానికి ప్రతీకగా నిలిచారని, ప్రజల పాపాలను తొలగించడానికి ముళ్ల కిరీటంతో సిలువను అధిరోహించారని క్రీస్తును




కొనియాడారు. ప్రతి ఒక్కరిపై ఆ ప్రభువు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అలాగే మల్కాజిగిరి పరిధిలో ఎక్కడ క్రిస్మస్ వేడుకలు జరిగినా తాను తప్పకుండా పాల్గొంటానని తెలిపారు.
ఈ సందర్భంగా మల్కాజిగిరి నియోజకవర్గ అభివృద్ధికి లి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డిలి చేస్తున్న కృషిని, సాధిస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఆయన ప్రసంగానికి స్పందించిన అక్కడి ప్రజలు చప్పట్లతో తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# ప్రజా రవాణా సేవలను మరింత విస్తరించి, కొత్త కాలనీల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

21 డిసెంబర్ తెలుగు వెలుగు, మియాపూర్ పత్రికా ప్రకటన

అందించడంతో పాటు కొత్త ప్రయాణికులను ఆకర్షించాలనే ఉద్దేశ్యంతో టీజీ ఆర్టీసీ మియాపూర్-2 (మియాపూర్2) డిపో పరిధిలో ఈ సోమవారం నుంచి కొత్తగా బస్సు సేవలను ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ శ్రీ వి. వెంకటేశం గౌడ్ గారు తెలిపారు.

**వివరాలు ఈ విధంగా ఉన్నాయి:**

మొదటి బస్సుబీకే ఎన్‌క్లేవ్, సన్‌వే ఓపస్, హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీ, శ్రీవాణి నగర్, రెడ్డి కాలనీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం.
రెండవ బస్సుచక్రపురి కాలనీ నుంచి మియాపూర్ మెట్రో స్టేషన్, కోటి వరకు బస్సు సేవలు.మూడవ బస్సుఅమీన్‌పూర్ డబుల్ బెడ్‌రూం, కిస్తారెడ్డిపేట్, బీహెచ్‌ఈఎల్ మెట్రో ఎన్‌క్లేవ్, పటేల్ గూడ ప్రాంతాలకు అనుసంధాన బస్సు సౌకర్యం.నాల్గవ బస్సుఇంద్రేశం, పటాన్‌చెరు నుంచి సికింద్రాబాద్ వరకు నేరుగా బస్సు సేవలు.ఈ కొత్త బస్సు మార్గాల ద్వారా ఆయా కాలనీల ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన మరియు సమయపాలనతో కూడిన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని %MYP2 డిపో అందిస్తున్న బస్సు సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని డిపో మేనేజర్ విజ్ఞప్తి చేశారు.

– ఇట్లు
డిపో మేనేజర్
వి.వెంకటేశం గౌడ్
TGSRTC, మియాపూర్-2 డిపో

# శ్రీ కోదండ రామాలయం భీమారం ఆలయ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా భీమారం ఎన్నికైన సర్పంచ్ , ఉపసర్పంచ్ లకు సన్మానం

తెలుగు వెలుగు, న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ డిసెంబర్ 21:

భీమారం శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన భీమారం సర్పంచ్ ఉష్కమల్ల విజయలక్ష్మి – పున్నంచందు గార్లకు, ఉప



సర్పంచ్ కొల సత్యక్క– కిష్టయ్య ,ఆరెపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య గార్లకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది, నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కి తమ సహాయసహకారాలు అందిస్తామనీ తెలిపారు , ఈ కార్యక్రమం లో ఆలయ కమిటి చైర్మెన్ , ఆలయ ప్రధాన అర్చకులు, కార్యవర్గ సభ్యులు, డైరెక్టర్ లు , గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు ,యువత పాల్గోనడం జరిగింది.

# వాడిచార్ల ఐలమ్మ కుటుంబనికి అండగా ఉంటాం

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి

తెలుగు వెలుగు, న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

భువనగిరి పట్టణం లోని స్థానిక కుమ్మరి వాడ మాజీ కౌన్సిలర్ వాడిచార్ల లక్ష్మి కృష్ణ గారి మాతృ మూర్తి అకాల మరణం సందర్బంగా వారి కుటుంబని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరామర్శించారు ఈ సందర్బంగా వారి కుటుంబని కి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమం లో పొత్నాక్



ప్రమోద్ కుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు బిస్కోంట్ల సత్యనారాయణ వాడిచార్ల బాల రాజు వాడిచార్ల యాదగిరి మల్లేష్ పెంట ప్రవీణ్ గుర్రాల శీను తదితరులు పాల్గొన్నారు.

# గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా...

## గ్రామ అభివృద్ధి సర్పంచ్ లో కృషి చెయ్యాలి కుంభం అనిల్ కుమార్ రెడ్డి



తెలుగు వెలుగు, న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా

భువనగిరి పట్టణం లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో వలిగొండ మండలం వెల్వర్తి గ్రామం ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లకు ఆత్మీయ సన్మానం చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్బంగా వారు మాట్లాడు తు ప్రతి ఒక్కరు గ్రామ అభివృద్ధి కృషి చెయ్యాలి అని పిలుపు ఇచ్చారు.



# గాంధీ పార్కులో గాంధీ చిత్రపటాలను చేత పట్టుకొని నిరసన ..

- మహాత్మ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు..
- కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై కక్ష సాదిచటంకోసం మోడీ ,అమిత్ షా..
- పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని భారత దేశ పేదప్రజల గుండెల్లో మహాత్మాగాంధీజి
- డి సి సి అధ్యక్షుడు విప్ ఎమ్మెల్యే బీర్ల





**తెలుగు వెలుగు, న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**
బీజేపీ ప్రభుత్వం పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని భారత దేశ పేదప్రజల గుండెల్లో మహాత్మాగాంధీజి ఎప్పుడు ఉంటారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై కక్ష సాదిచటంకోసం మోడీ ,అమిత్ షా చూస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మండిపడ్డారు.ఆదివారం రోజు ఉదయం భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న గాంధీ పార్క్ వద్ద డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి ఆధ్వర్యంలో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన గాంధీ చిత్రపటాలను చేత పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు.ముందుగా మహాత్మ గాంధీ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆ తర్వాత నిరసనలో రాష్ట్ర, జిల్లా ,మండల స్థాయిలో పెద్దఏతున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్న.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు జీవోనాపాధికై 2005 లో ఆనాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టాన్ని తెచ్చిందన్నారు. మోదీ హయాంలో ఎన్డీయే ప్రభుత్వం ఉపాధి హామీ పథకం ముఖ్య ఉద్దేశానికి తూట్లు పొడుస్తూ పేద ప్రజల పొట్ట కొట్టేలా విబిజి రాంజీ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ ఔర్ అజ్వీక మిషన్ పథకాన్ని తెచ్చిందన్నారు. గతంలో ఉపాధి హామీ నిధులు 100% కేంద్రమే భరించేది, ఇప్పుడు 60% కేంద్రం 40% రాష్ట్రలు భరించాలని కేంద్రం అటుందన్నారు.మన రాష్ట్రంపై ఏటా 1000 కోట్లు భారం పడుతుందన్నారు. పథకాల్లో గాంధీ జీ పేరును తొలగిస్తారేగాని బారత దేశ పేదప్రజల గుండెల్లో గాంధీజీ ఎప్పుడు ఉంటారని అన్నారు.కేంద్ర ప్రభుత్వ సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని గాంధీ కుటుంబం పై కక్ష సాదిచటంకోసం మోడీ అమిత్ సహా చూస్తున్నారని బీర్ల అయిలయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉండు శోభ రాణి, పిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్ ఉపేందర్ రెడ్డి బర్రె జాంగిర్, గ్రంథాలయ చైర్మన్ అవేజే చిస్తి, మార్కెట్ చైర్మన్ రేఖా బాబు రావు, సేవల రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ సేవాదళ్ జిల్లా చైర్మన్ శ్యామల రవీందర్, చౌదరి జిల్లా సెక్రెటరీ, వజీర్ బాయ్,,భరత్ గౌడ్ ,బాలరాజ్, ధర్మశాల చైర్మన్ కృష్ణమూర్తి, డి రాములు , బెండర్ లాల్ రాజ్, సత్యనారాయణ, పెంట ప్రవీణ్, రేషన్ డీలర్ అధ్యక్షుడు ఎలగల రాజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పడిగల ప్రదీప్, చాలా వెంకట్ రెడ్డి రాముల భీమ్లా నాయక్, భువనగిరి మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణా రెడ్డి, సర్పంచులు ఎంపీటీసీలు కౌన్సిలర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కన్నాపురం లో పోలియో చుక్కల ప్రారంభం

### అంగవైకల్య సమాజం కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని పిలుపు

**తెలుగు వెలుగు, న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్, డిసెంబర్ 21,**



ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కన్నాపురం గ్రామంలో ఈరోజుల్లో అంగవైకల్యం వచ్చే పోలియో వ్యాధి నుంచి పిల్లలను కాపాడటానికి తల్లిదండ్రులు ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో దేశవ్యాప్తంగా పోలియో చుక్కల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐదేళ్లలోపు పిల్లలు పోలియో బారిన పడకుండా ఉండటానికి తల్లిదండ్రులు సహకరించాలి అని గ్రామీణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమాలు జరపడం వల్ల అంగవైకల్యాలు పూర్తిగా తగ్గుతాయి, ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతూ, వేలాది మంది చిన్నారులకు చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది మరియు స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు , ఎంపిటిసి లు , ఆశ వర్కర్లు, ఏడబ్ల్యుసి సిబ్బంది పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేసి ఈ కార్యక్రమంలో విజయవంతం చేశారు.

# ఒంటిమిట్ట బీజేపీ మండల అధ్యక్షుడు రుద్రరాజు భాను ప్రకాష్‌రాజు పోలియో చుక్కల ప్రారంభం..

### అంగవైకల్య సమాజం కోసం తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని పిలుపు

**ఒంటిమిట్ట తెలుగు వెలుగు, న్యూస్ డిసెంబర్ 21:**
అంగవైకల్యం వచ్చే పోలియో వ్యాధి నుంచి పిల్లలను కాపాడటానికి తల్లిదండ్రులు ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా చుక్కలు వేయించాలని ఒంటిమిట్ట బీజేపీ మండల అధ్యక్షులు రుద్రరాజు భాను ప్రకాష్‌రాజు పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న పోలియో చుక్కల కార్యక్రమానికి రాచగుడిపల్లెపంచాయతీలోని రాచపల్లిలో ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, స్థానిక నాయకులు, ఆశా వర్కర్లు, ఏడబ్ల్యుసి సిబ్బంది పాల్గొని చిన్నారులకు చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన రుద్రరాజు భాను ప్రకాష్‌రాజు మాటల్లో.. “పోలియో వ్యాధి పూర్తిగా అంతరించిపోయేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి అద్భుతం. నరేంద్ర మోదీగారి నాయకత్వంలో దాదాపు 54.07 లక్షల మంది చిన్నారులకు 61.26 లక్షల డోసుల చుక్కలు సిద్ధం చేశారు. ఈ ఐదేళ్లలోపు పిల్లలు పోలియో బారిన పడకుండా ఉండటానికి తల్లిదండ్రులు సహకరించాలి. గ్రామీణ



ప్రాంతాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరపడం వల్ల మన కడప జిల్లా, ఒంటిమిట్ట మండలంలో అంగవైకల్యాలు పూర్తిగా తగ్గుతాయి” అని అన్నారు. ఆయన రాచపల్లి ప్రజలతో మమేకమవుతూ, చుక్కల ప్రాముఖ్యతను వివరించారు.కడప జిల్లాలో పోలియో చుక్కల కార్యక్రమం భారీ స్థాయిలో జరుగుతోంది. గత ఏడాది నుంచి ఈ కార్యక్రమం విజయవంతంగా సాగుతూ, వేలాది మంది చిన్నారులకు చుక్కలు వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు. పోలియో వల్ల పిల్లల అంగాలు వంకరగా మారి, నడవడానికి, ఆడుకోవడానికి కష్టపడాల్సి వస్తుంది. ఇది ఆర్థిక భారం, మానసిక ఒత్తిడి కలిగిస్తుంది. అందుకే ప్రతి ఐదేళ్లలోపు పిల్లలకు రెండు డోసులు చుక్కలు వేయడం కీలకం. ఈ చుక్కలు 100 శాతం సురక్షితమైనవి, పార్శ్వప్రభావాలు లేవని నిపుణులు చెబుతున్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ బి. నాగరాణి, ఆశా వర్కర్ సి. నాగమణి, ఏడబ్ల్యుసి సిబ్బంది పి. సుజాత, కె. బాబమ్మలు చురుకుగా పాల్గొన్నారు. వారు ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులను గుర్తు చేసుకుంటూ, చుక్కలు వేస్తున్నారు. రాచపల్లి గ్రామస్తులు ఈ కార్యక్రమానికి స్పందించి, తమ పిల్లలను తీసుకువచ్చారు. “మా పిల్లల భవిష్యత్తు కోసం ఈ చుక్కలు అతి అవసరం. బీజేపీ నాయకుల సహకారం సంతోషం” అంటూ గ్రామీణులు స్పందించారు.ఒంటిమిట్ట మండలంలో ఇలాంటి కార్యక్రమాలు జరగడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుంది. రుద్రరాజు భాను ప్రకాష్‌రాజు లాంటి నాయకులు ముందుండటం ప్రభుత్వ కార్యక్రమాల స్థాయిని పెంచుతోంది. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వదులుకోకుండా, చుక్కలు వేయించుకోవాలని స్థానికులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా మన ప్రాంతం పోలియో రహితంగా మారాలని అందరూ కోరుకుంటున్నారు.

# పల్స్ పోలియో కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ ప్రసన్న ఒంటిమిట్ట,

**తెలుగు వెలుగు, న్యూస్, డిసెంబర్ 21:**
రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ ప్రసన్న ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య పరిధిలోని ఒంటిమిట్ట బస్టాండ్ నందు ఉన్న పోలియో కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి టాలీ షీట్ ను,పల్స్ పోలియో యాప్ ను తనిఖీ చేసి, చిన్న పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ సి.భావన రెడ్డి, పి హెచ్ ఎన్ వెంకట సుబ్బమ్మ, ఎంపీహెచ్ఓ ఎంవీవీ ప్రసాద్, సూపర్ వైజర్ జి. భాస్కర్ రెడ్డి, ఏఎన్ఎం నాగమణి పాల్గొనడం జరిగింది.




# పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకుడు గఫార్ రెహమాన్

**ఒంటిమిట్ట, తెలుగు వెలుగు, న్యూస్,డిసెంబర్21:**
ఒంటిమిట్ట మండలం నరవ కాటిపల్లి గ్రామం అరుంధతికాలనీ ప్రాథమిక పాఠశాల లో పోలియో ఆదివారం నిర్వహించారు. గ్రామం లోని ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించారు. ఈ కార్యక్రమం లో మండల టి.డిపి. మైనార్టీ అధ్యక్షుడు ఎస్. గఫార్ రహిమాన్, మాజీ ఎంపీటీసీ, మండల ఎస్. సి. సెల్ అధ్యక్షుడు వి.నరసింహులు, కార్యదర్శి. బి. గోవిందు, టీడీపీ గ్రామ కమిటీ కో ఆర్డినేటర్ యం. రవిశంకర్,



ఎస్.సి.సెల్ సభ్యుడు యం. పెద్ద సుబ్బయ్య పాల్గొన్నారు గఫార్ రహిమాన్ మాట్లాడుతూ గ్రామం లోని ఐదేళ్ల లోపు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించి,తల్లిదండ్రులకు చైతన్యవంతం చేసేలా అవగాహన కల్పించామని, ప్రతి ఒక్కరు పోలియో రహిత సమాజం లక్ష్యంగా ప్రభుత్వకార్యక్రమాలకు సహకరించాలని కోరారు. మాజీ ఎంపీటీసీ నరసింహులు మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు చుక్కలు అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి పోలియో రహిత సమాజం లక్ష్యంగా సామాజిక బాధ్యతను చాటలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో టి. హవీల, సి. హెచ్. ఒ., జి. వనిత ఆశ వర్కర్, యం. వెంకట సుబ్బమ్మ, ఏ డబ్ల్యు ఓ డబ్ల్యు ఓ, వి. సావిత్రి, ఏ డబ్ల్యు ఓ హెచ్చరియు తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న కటికల బాలకృష్ణ

**తెలుగు వెలుగు,న్యూస్, కారంపూడి, డిసెంబర్ 21**

డిసెంబర్ 21 ఆదివారం నాడు పల్నాడు జిల్లా కారంపూడి పట్టణం లోని మెయిన్ రోడ్ లో ఐదేళ్లలోపు వయసు ఉన్న చిన్న పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు కటికల బాలకృష్ణ పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు



మస్తాన్ జానీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ క్రామేడ్ రామమూర్తి మృతికి నాయకులు ఘన నివాళి..

**కుందుర్పి , డిసెంబర్, 21,, తెలుగు వెలుగు, న్యూస్.**
భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ కామ్రేడ్,పి, రామ్మూర్తి శనివారం మృతి చెందారు. ఈక్రమంలోనే కా,,రామమూర్తి అమరుడైనందున ఆయన భౌతికకాయానికి ఘన నివాళులు అర్పించారు. ఆయన కుటుంబం సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అంతక మునుపు ఆయన మృతదేహానికి అరుణ పథకంను కప్పి



పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను చివరిగా స్మరించి కొన్నారు. సిపిఐ కార్యకర్తలు ,నాయకులు రామ్మూర్తి భూభాగవతం మొదలగు నాటకాల్లో నటిస్తూ పోలీస్ పాత్రను విషయాన్ని ధరిస్తూ పార్టీ కోసం పార్టీ నిర్మాణం కోసం సేవలందించాడని గుర్తు చేసుకున్నారు. రామమూర్తి,అమర్ హై, రామ్మూర్తి ఆశయాలను ఆచరణలో కొనసాగిద్దాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బికె, గోపాల్, ఈరన్న, నరసింహులు, నాగభూషణం, కె, ఈరన్న, రామదాసు, తదితరులు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న కూటమి నేతలు.

**తెలుగు వెలుగు, న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 21 ద్వారకాతిరుమల.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. ఐదేళ్లు లోపు వయసులో ఉన్న నిండు ప్రాణానికి రెండు చుక్కలు పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. అందులో భాగంగా గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు ఆదివారం ద్వారకాతిరుమలలో జరిగిన పోలియో చుక్కలు



కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం వాణిజ్య విభాగం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, జనసేన పట్టణ అధ్యక్షులు కోట అంజిబాబు , బిజెపి పట్టణ అధ్యక్షులు మెట్టపల్లి మాణిక్యం, ఐటీడీపీ తాటి చిన్ని, క్లస్టర్ ఇంచార్జి చంద్రశేఖర్, వీసం నాగు తదితరులున్నారు.

# వేడిన వరాలిచ్చే.. వీరభద్రేశ్వరుడు.

- పంచభూతాలకు అది పతి వీరభద్రేశ్వరుడు.
- దజ్జుని  సంహారం చేసిన వీరుడే వీరభద్రేశ్వరుడు.
- అసలే రౌద్రుడు. ఉగ్రుడు వీరభద్రేశ్వరుడు.
- స్థానికంగా వెలిసిన పురాతన బసవన్న ఆలయం.
- అద్భుతంగా విరిసిన వీరభద్ర నందిని, శివలింగాలు శిథిలా వ్యవస్థలో ఆలయం.
- నాడు పూజలు, దీప,ధూపాలు కరువు.
- ఘన చరిత్రకు ప్రతిరూపం కుందుర్పి.
- దేవాలయాలకు పుట్టినిల్లు కుందుర్పి .

**కుందుర్పి  డిసెంబర్ 21, తెలుగు వెలుగు, న్యూస్ :**

భక్తులు భక్తి శ్రద్దలతో వీరభద్ర స్వామి కొలిస్తే వేడిన వరాలిచ్చే వీరభద్రేశ్వరుడు గా విరుజల్లుతున్నాడు. అనడంలలో అతిశయోక్తి లేదు. సమాజంలో ప్రకృతిలో సహజ సిద్ధంగా ఉచితంగా లభ్యమయ్యేవి నాడు గాలి, నీరు ఆకాశం, భూమి, నిప్పు ఇవి ఐదు పంచభూతాలకు పరిరక్షణ అధిపతిగా వీరభద్రుడు నిలిచారు. అనడంలో సందేహం లేదు. పరమశివుడు జడ జుటిన వెలసిన వాడే వీరభద్రేశ్వరుడు. కాగా రౌద్రుడు ఉగ్రరూపం దాల్చిన దేవుడుగా ఆయన ఎక్కడైనా గ్రామాలకు దూరంగా వీరభద్రుడు వెలుస్తాడు. దక్షున్నే సంహారం చేసిన వీరుడే ధీరు డే వీరభద్రుడు. శివ భక్త గణాలకు అధిపతి వీరభద్రుడు ఆయన అసలే రౌద్రుడు. ఉగ్రుడు రూపం అయినది. వీరభద్రుని దృష్టి గ్రామం పైన పడకూడదు అందుకే ఆయన గ్రామానికి దూరంగా కాస్త పక్కకు దూరంగా ముఖ ద్వారానికి వెలసి ఉంటాడు. మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రధాన రహదారి పక్కన ఆ స్వామి



ఉత్తర దిశగా ముఖద్వారంగా అతి పురాతన ఆలయం రెండు ప్రాకారాలలో బసవన్న ఆలయం వెలిసింది. ఆలయంలో స్వామివారు ఉగ్రుడు కాబట్టి ముఖ ద్వారానికి ఎదుట నంది విగ్రహాన్ని ముఖద్వారానికి ప్రక్కన వీరభద్రుడు విగ్రహాలను ఆనాటి పాలకులు గ్రామానికి పాలక క్షేత్రకుడిగా విగ్రహ ప్రతిష్టించారు. అప్పట్లో ఈ స్వామివారు నిలవెత్తు విగ్రహ రూపంలో వీరభద్రుడు వెలిసి ఎడమ పక్కన దక్షుడు కొలువు కొలువుదిరేలా భక్తులకు దర్శనం ఇస్తారు. అయితే వీరభద్రుడుకి రెండు పక్కల మూడు చేతులతో అవతరించి ఒక కుడి చేతిలో కత్తి త్రిశూలం, బర్జి చేత భూనీ, మరో ఎడమ చేతిలో ధనస్సు, బాణం డమరుకం. శివుడి ఆయుధాలను చేతపట్టినట్టు దర్శనం రూపంలో భక్తులకు భరోసా ఇచ్చేలా కనిపిస్తాడు. నాడు పూర్వకాలంలో రాతి రాతి గారితో ఆలయాన్ని నిర్మించారు. నేడు గారు పైవచ్చులు ఊడిపడి శీతాలా స్థితికి చేరుకుంది. గతంలో కొందరు స్వార్ధపరులు ఈ ఆలయంలో ఏకశిలా సుద్ధి విగ్రహం కింద గుప్త నిధులు దాగి ఉన్నాయని భావనతో తవ్వకాలు ప్రయత్నాలు జరిపారు. ఆయన ప్రయత్నాలు ప్రజల భగ్నం చేయగా ఫలించలేదు. ఆ గ్రామస్తులు ఆర్థిక వితరణతో ఆలయం కు వెలుగుకు నోచుకో నెల విద్యుత్ సౌకర్యం ప్రహరి ఇనుప తలుపులు నిర్మాణం చేయించారు. ఆలయంలో కళాత్మకంగా ఉట్టిపడేలా నంది విగ్రహం పండుకున్నట్టు కళాకారులు సుందరంగా చెక్కడం విశేషం. నంది పక్కనే వీరభద్ర విగ్రహం వెలసిన విషయం విధితమే. మరో పక్కన ఆలయంలో శివలింగం వెలిసింది. ఈ శివలింగానికి ఎదురుగా మరో నంది విగ్రహం వెలిసింది  ఈ శివలింగానికి మూడో బ్రహ్మ సూత్రాలు కలిగినది. మూడు గీతాలు ఉన్నాయంటే ఆలయాన్ని దర్శించిన భక్తులకు మంచి శుభాలు కలిగి ఆలయం ఆదరణ పొందుతుందని విశ్వాసం ప్రజల్లో ఉంది. ఆ స్వామి వారిని ఒకసారి దర్శిస్తే 1000 సార్లు దర్శనం చేసినంత పుణ్యఫలం లభిస్తుందని గట్టి నమ్మకం భక్తులలో ఉంది ప్రసన్న



వదనంతో కిరీటం మాకుటాన్ని కలిగి స్వామి ఆరచేతిలో వివిధ ఆయుధాలతో దర్శనం కొలువుదీరాడు. ఆయనను దర్శించిన మాత్రాన భక్తులు ఎంతటి క్లిష్ట సమస్యలైనా అయినా తొలగిపోతాయని. వ్యాధులు నశించి ఆయురారోగ్యాలతో చేకూరుతాయని ప్రసిద్ధి ముఖ్యంగా ఆగమన సాంప్రదాయంలో క్షేత్రపాలకుడు పూజకు చాలా విశేష స్థానం కలదు. క్షేత్రపాలకుడు పూజలు చేయడం పట్ల ఆ క్షేత్రంలో ఉన్న భక్తులు ఎటువంటి భయ బదులు లేకుండా, సుఖ సంతోషాలతో ఉంటారు. మంగళవారం, అమావాస్య రోజులలో చేసే వీరభద్ర పూజ అనేక ఫలితాలు ఇస్తుందని అగమన శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ స్వామి పూజతో సకల గ్రహ, అరిష్ట దోషాలు. దుష్ట గ్రహ పీడలు తొలగిపోతాయి. అదేవిధంగా పిల్లల సంతానం, ఐశ్వర్యం మొదలైన చేకూరుతాయని భక్తుల్లో ప్రగాఢ విశ్వాసం ఉంది. స్వామివారికి పంచామృతం, బిల్లోదకం  కలంక మోదకం హరి ద్రోహం  చర్మదకం, గాందోటకం, పుష్పదకం, శుద్ధ జలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం చాలా మంచి జరుగును ప్రస్తుతం ఇప్పుడిప్పుడే ప్రజలు ఆర్థిక వితరణతో ఆలయం మరమ్మత్ చేసే అభివృద్ధి బాటలో కొనసాగడం విశేషం. ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ కృషి చేయాలని కోరుతున్నారు భక్తులు ఇకనైనా ఘన చరిత్ర కలిగిన ఈ దేవాలయం భవిష్యత్తులో ఈ క్షేత్రం దిన దిన అభివృద్ధి చెందాలని ఆ గ్రామ ప్రజలు, భక్తాదులు కోరుతున్నారు.

## చిన్నారులందరికీ పోలియో నివారణ చుక్కలు వేయించాలి: యార్లగడ్డ

**గన్నవరం : తెలుగు వెలుగు, ప్రతినిధి సురేష్**

ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో నివారణ చుక్కల మందు వేయించాలని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తల్లిదండ్రులకు సూచించారు. ఆదివారం ఉదయం గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రంలో చిన్నారులకు పోలియో నివారణ చుక్కల మందు వేసి నియోజకవర్గంలో పల్స్ పోలియోను యార్లగడ్డ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో మన దేశం నుండి పోలియో మహమ్మారిని ఇప్పటికే తరిమి కొట్టామని, అయినప్పటికీ అక్కడక్కడ ఒకటి అర కేసులు నమోదవడంతో ముందు జాగ్రత్తగా ప్రభుత్వం మరోసారి పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముస్తాబాద్ పీహెచ్సీ పరిధిలో 4844 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం 29 బూత్ లతో పాటు నాలుగు ట్రాన్సిట్లు, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆదివారం బుత్ లలో చుక్కల మందు వేసి సోమ,



మంగళవారాల్లో ఇంటింటికి తిరిగి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారని చెప్పారు. తమ బిడ్డల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు పోలియో నివారణకు మందు వేయించాలని ఎమ్మెల్యే సూచించారు. అద్వాన స్థితిలో ఉన్న గన్నవరం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. ఇప్పటికే హెచ్ సి ఎల్ సంస్థ తమ సి ఎస్ సార్ నిధులతో వైద్యశాలకు జనరేటర్ ఏర్పాటు చేసిందని, కోల్ ఇండియా సిఎస్ఆర్ నిధులతో ఈ వైద్యశాలలో అధునాతన హంగులతో నూతన భవనాలు నిర్మించనున్నట్లు యార్లగడ్డ చెప్పారు.



అదునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేసి రాబోయే సంవత్సర కాలంలో ఈ వైద్యశాలను కార్పొరేట్ స్థాయి వైద్యశాలగా తీర్చిదిద్దుతామని, పేదలతోపాటు ఉన్నత వర్గాల ప్రజలు ఇక్కడ వైద్య చికిత్స పొందేలా అభివృద్ధి చేస్తామని రోగులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గూడపాటి తులసి మోహన్, కొమ్మరాజు సుధీర్, పడమట రంగారావు, బోడపాటి రవి, దేవినేని సులోచన, జాస్తి శ్రీధర్, కాసర్నేని రంగబాబు, గొంది శివ కోటేశ్వరరావు, అన్నే హరికృష్ణ, డాక్టర్ సృజన, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపు

**రాయచోటి, తెలుగు వెలుగు, న్యూస్ డిసెంబరు 21:-**

పోలియో రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని..నిండు జీవితానికి రెండు చుక్కలు అని పిలుపు నిచ్చారు రాష్ట్ర రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి..లి

రాష్ట్ర వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణ లో భాగంగా అన్నమయ్య జిల్లా రాయచోటి లో డైట్ కళాశాలలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కార్య క్రమం లో రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ....లి పోలియో రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా ప్రభుత్వం ఈ బృహత్తర కార్యక్రమాన్ని



చేపట్టిందనన్నారు. ఇప్పటికే  పోలియో దాదాపు నిర్మూలింపబడినప్పటికీ, ముందు జాగ్రత్తగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని తెలిపారు

జిల్లాలో 5 సం.రాల లోపు చిన్నారులు సుమారు 1,78,150 మంది కి పోలియో చుక్కలను వేసేందుకు 1615 పోలియో కేంద్రాలను,3230 బృందాలనుఏర్పాటు చేయడం జరిగిందనన్నారు. జిల్లాలోని 788 హైరిస్క్ ప్రాంతాలలో ఐదేళ్ల లోపు వయసున్న చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి, వారి భవిష్యత్తును సురక్షితం చేయాల్సిన బాధ్యత తల్లి దండ్రులపై ఉందని తెలిపారు. 54 మొబైల్ బృందాలు ఇందుకోసంపనిచేస్తున్నాయన్నారు. ఒక్క చిన్నారి



కూడా ఈ చుక్కల కార్యక్రమానికి దూరం కాకూడదని, క్షేత్ర స్థాయిలో అధికారులు మరియు ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి వంద లక్ష్యాన్ని చేరుకోవాలనన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఈ నెల 22,23 వ తేదీలలో రెండు రోజుల పాటు ఆరోగ్య కార్య కర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలను వేస్తారని,ప్రతి చిన్నారికి పోలియో చుక్కలను వేసే బాధ్యత వైద్య సిబ్బంది తోపాటు వారి చిన్నారులకు పోలియోచుక్కలను వేయించు కోవడం తల్లిదండ్రులు తమ బాధ్యత గా భావించాలన్నారు.

## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం.

**తెలుగు వెలుగు, న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 21 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి ఆదివారం కండ్రికగూడెం వాస్తవ్యులు తండా కళ్యాణ చక్రవర్తి దంపతులు 1,01,116/-రూపాయలు ఆలయ కార్యాలయంలో  జమ చేశారు. దాతలకి దేవస్థానం  ఏఈఓ నటరాజు విరాళం బ్రాండు ను అందజేసి  దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

## పల్స్ పోలియో కార్యక్రమం లో పాల్గొన్న పంగులూరి అంజయ్య



**తెలుగు వెలుగు,న్యూస్, కారంపూడి, డిసెంబర్ 21**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలో ఆదివారం పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ ఏపీ స్టేట్ ప్రధాన కార్యదర్శి డీసీ -4 ఛైర్మన్  పంగులూరి అంజయ్య పాల్గొని చిన్నారులకు పోలియో డ్రాప్స్ వేయటం జరిగింది. ఆయన తో పాటు ఆరోగ్య కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.

## మాచర్ల పట్టణం లోని 24, 25 వ వార్డు లలో పల్స్ పోలియో కార్యక్రమంను ప్రారంభించిన దొడ్డా. చందు , కోమటి. వీరు

**తెలుగు వెలుగు,న్యూస్, మాచర్ల, డిసెంబర్ 21**



నేడు ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా మాచర్ల టౌన్ నందు ప్రారంభించి, చిన్నారులకు పోలియో చుక్కలు వేయించటం జరిగింది. ఈ సందర్భంగా కోమటి వీరు, దొడ్డా చందు మాట్లాడుతూ.. 5 సంవత్సరాల లోపు ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయించాలని, రెండు పోలియో చుక్కలు వేయించుకొంటే ముందు ముందు రాబోయే అంగ వైకల్యాన్ని రాకుండా నివారించవచ్చునని, ఈ రెండు చుక్కలు బిడ్డని పోలియో రాకుండా రక్షిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డా వెంకటేష్ , గోబ్బూరి లక్ష్మణ్ , ఏఎన్ఎం,ఆశావర్కర్ , మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా  శ్రీవారి గ్రామోత్సవం.

**తెలుగు వెలుగు, న్యూస్ ఏలూరు జిల్లా డిసెంబర్ 21 ద్వారకాతిరుమల.**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి క్షేత్రంలో ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని ఐదవ రోజు శ్రీవారి తిరువీధి సేవ భక్తులకు నేత్రపర్వమైంది. శనివారం ఆలయ ఆవరణలో తొళక్క వాహనంపై స్వామి, అమ్మవార్లుతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేశారు .అనంతరం పురవీధుల్లో గజలక్ష్మి, అశ్వాముతో మేళ తాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా జరిగింది. భక్తులు అత్యంత భక్తి శ్రద్దలతో స్వామివారి ని దర్శించారు. తిరువీధి సేవ అనంతరం స్వామి అమ్మవార్లను ధనుర్మాస మండపంలో కొలువు తీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు ఇచ్చారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456